


# విజయభాను





హైదరాబాద్, శుక్రవారం 01-09-2017 | VIJAYABHANU DAILY HYDERABAD EDITION | సంపుటి : 36 సంచిక : 350 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## మూడునెలల్లో కార్యక్రమం పూర్తికావాలి

### అధికారులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశం

### త్వరలో తహసీల్దార్లతో సమావేశం



హైదరాబాద్ : భూమి రికార్డుల ప్రక్షాళన పకడ్బందీగా, అత్యంత పారదర్శకంగా జరుగాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్షాళనలో ఏ ఒక్క రైతుకు ఎలాంటి హాని కలుగకూడదని స్పష్టంచేశారు. రికార్డుల ప్రక్షాళన తరువాత రూపొందిన పక్కా రికార్డుల ఆధారంగానే రైతులకు ఏడాదికి రూ.8 వేల పెట్టుబడి ఇస్తామన్నారు. వచ్చే ఏడాదినుంచి ఈ పథకాన్ని అమలుచేయాల్సి ఉన్న నేపథ్యంలో భూమి రికార్డుల ప్రక్షాళనను మూడు నెలల్లో పూర్తిచేయాలని సీఎం అధికారులకు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్దేశించిన గడువులోగా ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయడానికి వీలుగా 1193 బృందాలు ఏర్పాటుచేయాలని, ఒక్కో బృందానికి తొమ్మిది గ్రామాలు కేటాయించాలని అన్నారు. ఈ బృందాల ఏర్పాటు బాధ్యతను జిల్లా కలెక్టర్లకు సీఎం అప్పగించారు. లెక్కలన్నీ సవరించిన తరువాత భూముల తుది జాబితాపై గ్రామంలోని రైతులందరి సంతకాలు తీసుకొని వెల్లడించాలన్నారు. రికార్డుల ప్రక్షాళనలో భాగంగా తొలుత ఏ విధమైన చిక్కులు, సమస్యలు లేని సుమారు 95 శాతానికి సంబంధించి వివరాలు ఖరారుచేయాలని అన్నారు. భూమి రికార్డుల సరళీకరణ, ప్రక్షాళనపై సీఎం బుధవారం ఉదయం ప్రగతిభవన్‌లో రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఒకప్పుడు తరువాయి 2లో

### ముంబయిలో భవనం కూలి

# 10మంది దుర్మరణం

### ఇద్దరు అగ్నిమాపక సిబ్బంది సహా 15మందికి గాయాలు

### కొనసాగుతున్న సహాయక చర్యలు



ముంబయి: ఓ వైపు భారీ వర్షాలతో అతలాకుతలమవుతున్న దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భిండి బజార్ ప్రాంతంలో గురువారం ఓ ఐదంతస్తుల భవనం కుప్ప కూలింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ఇద్దరు అగ్నిమాపక సిబ్బంది సహా 15 మంది గాయపడగా.. మరో 25 మందిని రెస్క్యూ సిబ్బంది రక్షించారు. శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఘటనాస్థలానికి చేరుకున్న ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. గురువారం ఉదయం 8.30గంటల తరువాయి 2లో



## ఆ డబ్బంతా చట్టబద్ధం కాదు

- నోట్ల రద్దు కుంభకోణం కాదు
- ప్రత్యక్ష పన్నుల ఆదాయం పెరిగింది
- నల్ల ధనం 90 శాతం నిర్మూలనైంది
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ

దిల్లీ: పెద్దనోట్ల రద్దు ఫలితం వూహించినట్లే సానుకూలంగా ఉందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీ అన్నారు. దీనివల్ల ఆర్థికంగా దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు. అయితే రద్దు తరువాయి 2లో

### ఢిల్లీకి చేరిన

## తమిళ ప్రకంపన!

- వెంటనే బలపరీక్ష నిర్వహించాలి
- గవర్నర్‌కు ఆదేశాలు ఇవ్వండి
- రాష్ట్రపతిని కోరిన ప్రతిపక్ష సభ్యులు



న్యూఢిల్లీ: తమిళ రాజకీయ ప్రకంప నలు ఢిల్లీకి చేరా యి. సీఎం పళని స్వామికి మెజారిటీ లేదని, తమిళ నాడు అసెంబ్లీని వెంటనే సమావేశ పరిచి.. బల పరీక్ష ను నిర్వ హించా లంటూ ప్రతిపక్ష నేతల బృందం గురువారం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిసింది. రాష్ట్రపతిని కలిసినవారిలో డీఎంకే, వామపక్షాలు, కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

అన్నాడీఎంకేలో దినకరన్ వర్గం ఎమ్మెల్యేలు ఎదురుతిరగడంతో పళని సర్కారు మైనారిటీలో పడిన సంగతి తెలిసిందే. సీఎం పళని వర్గానికి మెజారిటీ తరువాయి 2లో

## మట్టిరోడ్డు అనేది లేకుండా చేస్తాం



హైదరాబాద్ : ఎన్ని నిధులు కావాలన్నా ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నానని, అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావులతో కలసి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం సాయిరూప గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదన్నారు. ఎంత ఖర్చు చేశామనేది ముఖ్యంకాదన్నారు.

ఇచ్చిన నిధులు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాలలో రైతు బజార్‌ల ఏర్పాటు కోసం నిధులను కేటాయించామని, త్వరలో నిర్మాణాలు తరువాయి 2లో

## అమరావతికి అంతర్జాతీయ ఖ్యాతి



అమరావతి: అమరావతికి అంతర్జాతీయ ఖ్యాతి దక్కింది. అంతర్జాతీయ స్థాయిలో నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని నగరం అమరావతి పేరు మరోమారు మార్మోగనుంది. అమెరికా, ఐరోపా దేశాల్లో త్వరలో జరగనున్న అంతర్జాతీయ బౌద్ధ విశేషాల ప్రదర్శనలో అమరావతి, ఆంధ్రదేశం తరువాయి 2లో






### టేకిట్ ఈజీ



కమల్‌హసన్ రాజకీయాల్లోకి దిగుతున్నారు! ఇక రంజుగా ఉంటుంది రాజకీయం!!

### డ్రగ్స్ కేసులో రెస్టారెంటు

## నిర్వాహకుడి అరెస్టు

హైదరబాద్ : డ్రగ్స్ కేసులో ఓ రెస్టారెంటు నిర్వాహకుడిని రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఎల్బీనగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో డీసీపీ వేంకటేశ్వర్‌రావు నిందితుని వివరాలు వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం కడపజిల్లా మైదుకూరుకు చెందిన కొప్పర్తి అన్నారపు పవన్‌కుమార్‌రెడ్డి(34) బీటెక్ పూర్తిచేశాడు. నగరంలోని కొండాపూర్ కొత్తగూడ సమీపంలోని శ్రీరాంనగర్‌లో ఉంటున్నాడు. గతంలో హైదరాబాద్, దిల్లీ ఐటీసంస్థల్లో ఉద్యోగంచేసి 2014లో మానేసి సొంతవ్యాపారం పెట్టుకున్నాడు. తాజాగా షేక్‌పేటలో వర్షిత ఫ్యామిలీ మల్టీవెర్షన్ రెస్టారెంటు నడుపుతున్నాడు. జూబ్లీహిల్స్‌లోని ఓవర్ ది మూన్ పబ్ (ఓటీఎం)కు తరచూ వెళ్తుంటాడు. గతేడాది నవంబరులో స్నేహితులతో కలిసి



గోవా వెళ్లిన పవన్‌కుమార్‌రెడ్డికి అక్కడ యాన్ అనే నైజీరియన్ పరిచయమయ్యాడు. యాన్ ద్వారా తరువాయి 2లో

# సామాజిక సేవలే రోటరీ లక్ష్యం



సిమిలిగుడ : సామాజిక సేవలే రోటరీక్లబ్‌ల లక్ష్యమని నాల్కో కార్యనిర్వాహక సంచాలకులు దిలీప్‌కుమార్ మహంతి అన్నారు. దమన్‌జోడి రోటరీక్లబ్ ఆధ్వర్యంలో దమన్‌జోడిలో 'రోటరీ మేకింగ్ ఏ డిఫెరెన్స్' అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు జరిగింది. మహంతి ముఖ్య అతిథిగా పాల్గొని సామాజిక సేవలపై ద ృష్టినిలిపి నిరుపేదలకు చేయూతను అందించాలని కోరారు. రోటరీ జిల్లా గవర్నర్ అజయ్ అగ్రవాలా మాట్లాడుతూ రోటరీ సేవలు అంతర్జాతీయస్థాయిలో విస్తరించామని, పోలియో నివారణకు చాలా క ృషి చేస్తున్నామన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు రబిశంకర్ దాస్ అధ్యక్షతనలో సభ్యులు సుజితాపాణి, అమియ్‌కుమార్‌స్వాయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదోతరగతి పరీక్షల్లో ఉత్తీర?త సాధించిన హర్షితా ఆనంద్, మాధవ్ చంద్రరౌత్, ఉత్తమ సేవలు అందించే సామాజిక కేంద్రం సిబ్బంది నిరంజన్‌బారిక్‌లను సత్కరించారు.

క్లబ్ ద్వారా నిర్వహించే చిత్రలేఖన పోటీల విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో అవిభక్త కొరాపుట్ జిల్లాకు చెందిన 24 రోటరీక్లబ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి.

# ఆటలాడితే ఆరోగ్యం..వికాసం

చెళ్లకెర : పాఠశాలలో నాలుగు గోడల మధ్య విద్యార్జన వల్ల ఉపయోగం లేదు. ప్రతి విద్యార్థి ఆటలు ఆడితే ఆరోగ్యంతోపాటు మనసు ఉల్లాసంగా ఉంటుందని చెళ్లకెర శాసనసభ్యుడు టి.రఘుమూర్తి అన్నారు. స్థానిక బిసినీరు ముద్దప్ప హైస్కూల్ మైదానంలో తాలూకా పదవిపూర్వ శిక్షణ శాఖ, ప్రభుత్వ ఎస్.జి.టి. పదవిపూర్వ కళాశాల సంయుక్తంగా కళాశాలల క్రీడా పోటీలు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యుడు రఘుమూర్తి విద్యార్థుల నుంచి క్రీడా జ్యోతిని అందుకుని పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ విద్యార్థుల శక్తిసామర్థ్యాలు, విద్యార్జనను ఎవరూ దొంగిలించరు. ప్రతిభ కనబరిస్తే దేశం యావత్తూ కొనియాడుతుందని బ్యాడ్మింటన్ క్రీడాకారిణులు పూసర్ల వెంకట సింధు, సైనా నెహ్వాల్ ప్రతిభను ఉటంకిస్తూ చెప్పారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరకంగా ద ృఢంగా ఉంటారని అన్నారు. గెలుపు, ఓటములను పక్కన పెట్టి క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరసభ అధ్యక్షురాలు బోరమ్మ, తళకు ఎస్.జి.టి. జూనియర్ కళాశాల ఆచార్య భగవంత కట్టిమని, చిత్రదుర్గం జిల్లా జూనియర్ కళాశాలల ఉపనిర్దేశకుడు టి.తిమ్మరాయప్ప, తాలూకా విద్యాధికారి సి.ఎస్.వెంకటేశప్ప, నగరసభ అధికారి హనుమంతరాజు, తాలూకా లోని వివిధ జూనియర్ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కోసం పాఠశాలకు తాళం

గంగావతి : ఉపాధ్యాయుల నియామకం కోరుతూ పాఠశాలకు తాళం వేసి నిరసన వ్యక్తం చేసిన సంఘటన బుధవారం ఆనెగుందిలో జరిగింది. హంపి రహదారిలోని ప్రాథమిక పాఠశాలలో 99 మంది విద్యార్థులు ఉన్నారు. ఒకటి నుంచి 5 తరగతులు ఉన్నాయి. కానీ ఉపాధ్యాయుడు మాత్రం ఒక్కరే ఉన్నారు. ఐదు తరగతుల విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పాల్సి ఉంది. ఈ పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండేవారు. వీరిలో ఒకరు రెండు నెలల కిందట ప్రసూతి సెలవుపై వెళ్లారు. మరో ఉపాధ్యాయుడిని డిప్యుటేషన్‌పై గంగావతి విద్యాశాఖ కార్యాలయానికి పంపారు. దీంతో గత మూడు నెలలుగా ఒక్కరితో నెట్టుకొస్తున్నారు. ఆయన సెలవు పెడితే పాఠశాలకు తాళం వేయాల్సిందే. ఈ సమస్యను ఎస్.డి.ఎం.సి, స్థానిక సంస్థ జనప్రతినిధులు పలుమార్లు బీఈవో ద ృష్టికి తెచ్చినా ఫలితం శూన్యం. దీంతో విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, ఎస్.డి.ఎం.సి. సభ్యులు పాఠశాలకు తాళం వేశారు. తాలూకా పంచాయతీ సభ్యుడు వెం.రమేశ్, గ్రామపంచాయతీ అధ్యక్షురాలు వినూశాషబ్బీర్ వీరికి సంఘీభావం ప్రకటించారు. విషయం తెలిసి ఆనెగుంది వచ్చిన గంగావతి బి.ఇ.ఒ. వీరభద్రయ్య గొండబాళను ప్రజలు నిలదీశారు.

వెంటనే ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. రెండ్రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇవ్వ డంతో నిరసన దీక్ష విరమించారు.

ఎస్.డి.ఎం.సి. అధ్యక్షుడు రామకృష్ణ పాల్గొన్నారు.

# ఫలితాల విడుదలలో జాప్యంపై ఆందోళన

బెంగళూరు : విశ్వేశ్వరయ్య సాంకేతిక విశ్వ విద్యాలయంలో (విటియు) నిర్వహిస్తోన్న పరీక్షల ఫలితాలను విడుదల చేయటంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఏబీవీపీ కార్యకర్తలు ధర్నాకు దిగారు. ఆందోళనలో భాగంగా నాగరబావిలోని వీటీయూ ప్రాంతీయ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించిన ఆందోళనకారులను నియంత్రిం చేందుకు పోలీసులు లాఠీలకు పనిచెప్పారు. ఫలితాలను ప్రకటించేందుకు ఐదు నెలలకు పైగా సమయాన్ని తీసుకుంటున్నారని ఆందోళన కారులు ఆరోపించారు. కాగా, వర్సిటీ అధికారుల నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ వీటీయూ పరిధిలోకి వచ్చే కళాశాలల బంద్ సెప్టెంబరు 1న నిర్వహించ నున్నామని వేర్వేరు విద్యార్థి సంఘాలు ఇప్పటికే ప్రకటించాయి.

ఆ బంద్‌కు తమ మద్దతు ఉంటుందని ఏబీవీపీ పథాధికారులు తెలిపారు.

# యాదాద్రీశుడికి నిత్యారాధనలు

యాదగిరిగుట్ట : శ్రీలక్ష్మీసమేతుడైన నరసింహుడిని సుప్రభాతంతో మేల్కొలిపిన పూజారులు పండితుల వేదమంత్ర పఠనాల మధ్య హారతిని నివేదించారు. ఆ పర్వంతో నిత్యా రాధనలు మొదలయ్యాయి. ప్రతిష్ఠాల యంలో ఉత్సవమూర్తులకు పాలతో అభిషేకం, తులసీ పత్రాలతో అర్చన జరిపాక మండపంలో నిత్యారాధనలు విశేషంగా నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహుల నిత్యాకల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా చేపట్టారు. విష్వక్సేన ఆరాధనతో నిర్వహించిన కల్యాణోత్సవంలో అలంకార మూర్తులను గజ వాహనంపై అధిష్ఠింపజేసి సేవోత్సవాన్ని చేపట్టారు.

మహామండపంలో సహస్రనామాలతో కొలుస్తూ అష్టోత్తరం నిర్వహించారు. అష్టో త్తరంలో పలువురు భక్తులు పాల్గొని ఆశీస్సులు పొందారు. అలంకార జోడు సేవోత్సవాన్ని శాస్త్రీ యంగా నిర్వహించారు.

# ఇకపై ఎనిమిది రోజులకోసారి తాగునీరు

బళ్లారి : నగర వాసులకు శుభవార్త. ఇక నుంచి ఎనిమిది రోజులకు ఓసారి తాగునీటిని సరఫరా చేయనున్నట్లు మేయర్ గుర్రం వెంకటరమణ ప్రకటించారు. చాలాకాలంగా 15రోజులకు ఓసారి నగరంలో తాగునీటిని సరఫరా చేస్తుండడంతో సామాన్య ప్రజానీకం అష్టకష్టాలు పడుతోంది. వీరి ఇబ్బందులను ద ృష్టిలో ఉంచుకుని, తుంగభద్ర కాలువలకు నీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో మేయర్ వెంకటరమణ జలమండలి అధికారులతో కలిసి నగరవాసుల తాగునీటి సరఫరాకు ఆధారమైన మోకా సమీపంలోని తుంగభద్ర జలాశయం కుడి దిగువ(ఎల్లెల్సీ) కాల్వను బుధవారం పరిశీలించారు. కాల్వ నుంచి నీటిని తోడే విషయమై అధికారుల నుంచి మేయర్ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నగర వాసుల అవస్థలను ద ృష్టిలో ఉంచుకుని ఎనిమిది రోజులకోసారి నీటిని సరఫరా చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అల్లీపురం తాగునీటి చెరువు నుంచి మదర్ ట్యాంక్‌కు నీటిని తోడి, అక్కడి నుంచి నగరంలో చాలా ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేసే వాళ్లం. ఇక నుంచి ఎల్లెల్లీ కాల్వ నుంచి నీటిని సంగనకల్లు సమీపంలోని పంపుహౌస్‌కు తోడనున్నట్లు మేయర్ వివరించారు. ఇక్కడి నుంచి నగరంలోని మిల్లర్‌పేట, బిసిలహళ్లి తదితర ప్రాంతాల్లో ఉన్న 13 ఓవర్‌హెడ్ ట్యాంకులకు నీటిని తోడి, ఆ ట్యాంకుల ద్వారా ప్రజలకు నీటిని అందిస్తామన్నారు. మరో వారం రోజుల్లో ఎనిమిది రోజులకోసారి తాగునీటి సరఫరా ప్రారంభమవు తుందన్నారు. జలమండలి అధికారి గంగాధరగౌడ, కార్పొరేటర్ కరెకోడప్ప తదితరులు పాల్గొన్నారు.

# 'కిస్' ఆదివాసీల పాలిట ఆరాధ్య సంస్థ

రాయగడ : భువనేశ్వర్‌లో ఉన్న కళింగ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్(కిస్) ఆదివాసీల పాలిట ఆరాధ్య సంస్థ అని వక్తలు అన్నారు. పురపాలక సంస్థ టౌన్‌హాలులో కిస్ విద్యాలయానికి ఆదివాసీ విశ్వవిద్యాలయ హోదా లభించడంపై ఆనందోత్సవ సభ నిర్వహించారు. అమూల్య రత్నసాహు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆయన మాట్లాడుతూ కిస్ విద్యాసంస్థలో జిల్లాకి చెందిన 3,600 మంది చిన్నారులు ఉచితంగా విద్యను అభ్యసిస్తున్నారన్నారు. కిస్ సంస్థ ఆదివాసీ విశ్వవిద్యాలయంగా అవతరిస్తే ఆదివాసీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించగలరన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ రోణిసబర్, అప్పలస్వామికద్రక, బసంత ఉలకా, కాశీరాంమాఝి, జిత్తు జకసిక, ఇస్మైల్ సబర్, హరప్రసాద్ హెప్రుక తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం మిఠాయిల పంపిణీ, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి ఆదివాసీలు హాజరయ్యారు.

# భాజపా కార్యవర్గ సమావేశం

బరగఢ్ : బరగఢ్ బిజు పట్నాయక్ టౌన్ హాలులో బుధవారం భాజపా జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించింది. పార్టీ జిల్లా అధ్యక్షుడు నారాయణ సాహు అధ్యక్షతన జరిగిన సభకు పద్మపూర్ శాసనసభ్యుడు ప్రదీప్ పురోహిత్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జిల్లాకి చెందిన నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా భువనేశ్వర్‌లో నిర్వహించే సభకు జిల్లా నుంచి అయిదువేల మంది నాయకులు, కార్యకర్తలు వెళ్లాలని తీర్మానించారు. మోదీ సరికొత్త ఇండియా కోసం క ృషి చేస్తున్నారని కార్యకర్తలంతా అందుకు సహకరించాలని ప్రతిజ్ఞ చేశారు.బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలని కోరారు. సుభాష్ చౌహాన్, డి.మురళీకృష్ణ, రబిదాస్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.

# 3.60 కోట్ల చేప పిల్లల పంపిణీ

## లక్ష్యాన్ని వివరించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



సంగారెడ్డి : గతంలో ఎన్నడూ లేని విధంగా చేతి వృత్తులకు అధికంగా నిధుల కేటాయింపులు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందని మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సంగారెడ్డి జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన జడ్పీ అధ్యక్షురాలు రాజమణి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌తో కలిసి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా రెండో విడతలో భాగంగా 3.60 కోట్ల చేప పిల్లలను పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. చేప పిల్లలను వదిలే లెక్కింపు తప్పనిసరి అని.. వీడియో రికార్డింగ్ చేయాలని, రాజీపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. గొర్రెల పంపిణీ కార్యక్రమం దేశంలో ఎక్కడా అమల్లో లేదని చెప్పారు. త్వరలో నియోజకవర్గానికి ఒక్కటి చొప్పున సంచార వాహనాలు మంజూరు చేస్తామని, వీటిద్వారా పశువులకు మెరుగైన వె%ద్యం అందించనున్నట్టు తెలిపారు. ప్రతి పక్షాలు అభివృద్ధిని చూసి ఓర్వలేక అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. సంగారెడ్డి పట్టణానికి మత్స్య శాఖ తరపున మార్కెట్ సదుపాయం కోసం రూ.50 లక్షలు, సదాశివపేటలో మార్కెట్ సదుపాయానికి రూ. 25లక్షలు మంజూరు అయ్యాయని వివరించారు. మత్స్యశాఖ మంత్రి శ్రీనివాస్ యాదవ్‌ను జడ్పీ అధ్యక్షురాలు రాజమణి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెరాస కంది, సంగారెడ్డి మండలాల పార్టీ అధ్యక్షులు చిల్వేరి ప్రభాకర్, బైండ్ల అశోక్, పట్టణ అధ్యక్షుడు ఆర్. వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి పెరుమాళ్ల నర్సింలు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కాసాల రాంరెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ జి.శ్రీహరి, బి.రవి, లియాఖత్ అలీ, కసిని విజయ్‌కుమార్, శాగని హరికిషన్, కె.వి.శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## అమరావతికి అంతర్జాతీయ ఖ్యాతి

అంశాలపై ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేశారు. మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్ ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తికావడాన్ని పురస్కరించుకుని ఈ ప్రదర్శనను నిర్వహించారు. ప్రపంచంలోని ప్రసిద్ధ మ్యూజియాల్లో అమరావతి ఉంది. ఆంధ్ర దేశపు బౌద్ధ విశేషాలను నిర్వాహకులు సేకరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని మ్యూజియాల్లోని అమరావతి, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన బౌద్ధ సంబంధిత విశేషాలు, కళాఖండాలు, చారిత్రక వస్తువులన్నింటినీ సమీకరించి, ఈ అంతర్జాతీయ ప్రదర్శనలో ఉంచారు.

## ముంబయిలో భవనం కూలి 10మంది మృతి

ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. భవనంలో తొమ్మిది కుటుంబాలు నివసిస్తున్నాయని అగ్నిమాపక విభాగ అధికారులు తెలిపారు. భవనంలో ఓ ప్లేస్కూల్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఉదయమే ఈ ఘటన చోటుచేసుకోవడంతో పెనుప్రమాదం తప్పినట్లయింది. ఈ భవనం 50ఏళ్ల క్రితం నిర్మించారని స్థానికులు చెబుతున్నారు.

కాగా.. ముంబయిలో మంగళవారం భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. దీంతో వరదలు సంభవించి అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. వరదల కారణంగా ముంబయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇప్పటికే 19 మంది ప్రాణాలు కోల్పోయారు.

## ఢిల్లీకి చేరిన తమిళ ప్రకంపన!

లేకపోయినా.. అసెంబ్లీలో విశ్వాస పరీక్ష నిర్వహించకుండా గవర్నర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, అధికార పార్టీకి అనుకూలంగా ఆయన వైఖరి ఉందని ప్రతిపక్ష సభ్యులు రాష్ట్రపతి దృష్టికి తీసుకొచ్చారు. దినకరన్ వర్గం ఎమ్మెల్యేల తిరుగుబాటు నేపథ్యంలో వెంటనే అసెంబ్లీ సమావేశపరిచి.. బలపరీక్ష నిర్వహించేలా గవర్నర్‌కు ఆదేశాలు ఇవ్వాలంటూ రాష్ట్రపతిని కోరారు.

అనంతరం సీపీఎం నేత ఏచూరి, సీపీఐ నేత రాజా, డీఎంకే నేత స్టాలిన్ తదితరులు మీడియాతో మాట్లాడారు. తమిళనాడులో వెంటనే బలపరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## ఆ డబ్బంతా చట్టబద్ధం కాదు

మూలంగా బ్యాంకుల్లోకి చేరిన డబ్బంతా చట్టబద్ధం అయిపోదని జైట్లీ పేర్కొన్నారు.. రద్దయిన పెద్దనోట్లపై రిజర్వ్ బ్యాంక్ బుధవారం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. రద్దయిన నోట్లలో దాదాపు 90శాతం తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి చేరాయి అని ఆర్‌బీఐ పేర్కొంది. అయితే అదంతా పెద్ద కుంభకోణం అని విపక్షాలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో జైట్లీ ఈ విధంగా స్పందించారు.

రద్దయిన నోట్లనీ బ్యాంకుల్లోకి తిరిగి చేరాయి అంటే.. ఆ సొమ్మంతా చట్టబద్ధమైనది అని అర్థం కాదు. పెద్దనోట్ల రద్దు తర్వాత నల్లధనం పూర్తిగా నిర్మూలన అయిందని ఎవరూ చెప్పలేరు అని జైట్లీ అన్నారు. నోట్ల రద్దు, జీఎస్‌టీ అనే అంశాలు ప్రత్యక్ష పన్నుల ఆదాయాన్ని పెంచాయని చెప్పారు. దీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలంలో ప్రయోజనాలు చేకూరుతాయని.. అందుకే ఎన్ని రాజకీయ ఒత్తిళ్లు వచ్చినా నోట్ల రద్దు చేపట్టామని పేర్కొన్నారు.

## కుదుటపడుతున్న టెక్సాస్

కారణంగా 31 మంది ప్రాణాలు కోల్పోయారు. 17 మంది కనిపించకుండా పోయారు. వరదల కారణంగా వీధులు, జాతీయ రహదారులు చెరువులను తలపించడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించింది. పరిస్థితిని చక్కదిద్దేందుకు వేలాది మంది సహాయక సిబ్బంది రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. వరదల్లో చిక్కుకున్న 13వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు హార్వే తుపాన్ లూసియానా వైపు మళ్లడంతో ఆ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

## మూడునెలల్లో కార్యక్రమం పూర్తికావాలి

ప్రభుత్వ ప్రధాన ఆదాయవనరుగా భూమి శిస్తు ఉండేది. అయితే కాలక్రమేణా రైతుల దగ్గర శిస్తు వసూలుకు బదులు ప్రభుత్వమే ఎకరానికి రూ.8 వేల చొప్పున పెట్టుబడి సమకూరుస్తున్నది. దీంతో భూమికి సంబంధించిన దృక్పథమే పూర్తిగా మారిపోయింది. ప్రపంచవ్యాప్తంగా రైతులను అన్ని దేశాలు గౌరవిస్తున్నాయి. ఆహారరంగంలో స్వావలంబన ఉండాలని ఏ దేశమైనా ఆలోచించడమే దీనికి ప్రధాన కారణం. మనదేశం కూడా అంతే. మన రాష్ట్రం కూడా వ్యవసాయిక ప్రధాన ప్రాంతమే కాకుండా ఇక్కడ సమశీతోష్ణ వాతావరణం ఉండటంవల్ల పంటలు బాగా పండుతాయి. రాబో యే సంవత్సరం నుంచి కాళేశ్వరం నుంచి గోదావరి నీళ్లు పుష్కలంగా లభ్యం అవుతాయి. చెరువులు నింపుకొంటాం. దీనిద్వారా పూర్వపు ఏడు జిల్లాలకు కాళేశ్వరం నీళ్లు ఉపయోగంలోకి వస్తాయి. పంటలు బాగా పండటంతో అన్ని రకాల ప్రజలు, రైతులు బాగుంటారు అని చెప్పారు. మనకున్న 31 మంది జిల్లా కలెక్టర్లకు ఏయే గ్రామాలను, ఏయే టీములకు కేటాయించాలో అధికారం ఉంటుంది. ఇది ప్రధానంగా భూమి రికార్డుల ప్రక్షాళన. ఇందులో భాగంగా రికార్డుల్లో ఉండే చిత్రవిచిత్రమైన చిక్కులు, వివాదాలు తలెత్తే అంశాలన్నీ పోవాలి. బై నంబర్ల గోల్‌మాల్ లేకుండా పోవాలి.

ఇక నుంచి కలెక్టర్ కోర్టు ఒక్కటే..

ఒక్క కలెక్టర్ కోర్టు మినహా ఇతర రెవెన్యూ కోర్టులన్నీ రద్దు చేయాలి. భూమి సంబంధ వ్యవహారాలు రాజ్యాంగపరంగా రాష్ట్ర పరిధిలో ఉంటాయి కాబట్టి, దానికి సంబంధించిన చర్యలు చేపట్టే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానిదే తుది నిర్ణయం. కాబట్టి దీనికి అనుగుణంగా న్యాయపరమైన చిక్కులకు ఆస్కారం లేనివిధంగా రికార్డుల ప్రక్షాళన జరుగాలి. భూమి రికార్డుల ప్రక్షాళన, సవరణలో పకడ్బందీగా, త్వరితగతిన పని పూర్తిచేసే తహసీల్దార్, ఆర్డీవో, జిల్లాస్థాయి అధికారులకు ప్రోత్సాహకాలు, సర్టిఫికెట్లు ఇవ్వాలి. గురువారం కలెక్టర్లు, ఆర్డీవోలు, ఇతర రెవెన్యూ సంబంధిత అధికారుల సమావేశం తరువాత త్వరలోనే రాష్ట్రంలోని తహసీల్దార్లతో సమావేశం ఏర్పాటుచేయాలి అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కే తారక రామారావు, జీహెచ్‌ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్, రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీఆర్ మీనా, విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పోలీస్ గృహనిర్మాణ సంస్థ చైర్మన్ కోలేటి దామోదర్, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, సీఎంవో అధికారులు, భూ రికార్డుల ప్రక్షాళన స్పెషల్ ఆఫీసర్ వాకాటి కరుణ, కలెక్టర్లు రఘునందన్‌రావు, వెంకట్రామ్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కేసులో రెస్టారెంటు నిర్వాహకుడి అరెస్టు

కొకైన్‌కు బానిసైన పవన్‌కుమార్‌రెడ్డి.. దానిని ఒక్కో గ్రాముకు రూ.5వేలకు కొనుగోలు చేసి తాను సేవించడమే కాకుండా స్నేహితులకు సైతం అమ్మడం ప్రారంభించాడు. తరచూ గోవా వెళ్లి కొనుగోలు చేసే అతనికి నగరంలోనే ఉండే కాస్మోస్ అనే నైజీరియన్‌ను పరిచయం చేశాడు యాన్. దీంతో వీరిద్దరి వద్ద కొకైన్ కొని ఎక్కువ ధరకు అమ్మి సొమ్ముచేసుకుంటున్నాడు. దీంతోపాటు నగరంలోని పబ్‌లలో ఈవెంట్లు నిర్వహించే మేనేజర్‌గానూ వ్యవహరిస్తున్నాడు. ఈవెంట్ల కోసం ముంబయి, బెంగళూరు, కొల్‌కత్తా, దిల్లీలకు చెందిన మహిళా మోడళ్లను రప్పించేవాడు. ఈవెంట్లకు వచ్చే కస్టమర్లకు డ్రగ్స్ సరఫరా చేయడంతోపాటు మోడళ్లుగా వచ్చిన యువతులను అక్రమ కార్యకలాపాలకు వినియోగిస్తూ సొమ్ముచేసుకుంటున్నాడన్న సమాచారం పోలీసులకు ఉంది. ఇటీవల రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్ పోలీసులు డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఆరుగురు నైజీరియన్లతోపాటు మరో నలుగురు స్థానికులను అరెస్టుచేశారు. ఇదే కేసులో నిందితుడైన పవన్‌కుమార్‌రెడ్డిని తాజాగా అరెస్టుచేశారు. సదరు నిందితుడిని కస్టడీలోకి తీసుకుని తదుపరి విచారణ చేపడతామని డీసీపీ తెలిపారు.

## మట్టిరోడ్డు అనేది లేకుండా చేస్తాం

పూర్తవుతాయన్నారు. మోడల్ చెరువును బృందావన్ గార్డెన్‌గా తీర్చిదిదద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రానున్న ఎన్నికల ముందే మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికీ నల్లా నీరు అందిస్తామన్నారు. మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు కేటాయించిన స్థలంలో మహిళలు ఇబ్బందులు పడకుండా ఆ స్థల సమీపంలో ఒక చెక్‌డ్యాంను నిర్మించనున్నట్లు వివరించారు. మంత్రి పదవి ప్రజలు పెట్టిన భిక్ష అని, ప్రజలకు విధేయుడిగా పని చేస్తానన్నారు. అర్హులందరికి రెండు పడక గదుల ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరు గమనిస్తున్నారన్నారు.

***రూ.70 కోట్ల పనులకు శంకుస్థాపన***

హుజూరాబాద్ పట్టణంలో బుధవారం రూ.70 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి ఈటల రాజేందర్, కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు శంకుస్థాపన చేశారు. ప్రయాణ ప్రాంగణ కూడలి సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని బోర్నపల్లిలో మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.1.80కోట్లతో నిర్మించిన మోడల్ హిందూ శ్మశాన వాటికను ప్రారంభించారు. అందులో నిర్మించిన పలు విభాగాలను పరిశీలించారు. అనంతరం కూరగాయల మార్కెట్ ఆవరణలో రైతు బజార్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తరవాత రూ.50 కోట్లతో నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి మోడల్ చెరువును పరిశీలించారు. మంత్రి ఈటల, కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావులకు ఘన స్వాగతం పలుకుతూ నగర పంచాయతీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

## జర్నలిస్టులు యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ రాని వారు సంప్రదించాలి

ఆదిలాబాద్: అక్రిడేషన్ కలిగిన 227మంది జర్నలిస్టులకు హెల్త్‌కార్డుల జారీ నిమిత్తం యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ ఇచ్చామని, ఆ సమాచారం అందని వారు తమ కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి ఎన్.భీంకుమార్ సూచించారు. ఇప్పటి వరకు కేవలం 32 మంది మాత్రమే జిల్లాలో ఆరోగ్యకార్డుల కోసం ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదుచేసుకున్నారని తెలిపారు. అందులో 22 మందికి కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సమాచారం పంపించినట్లు పేర్కొన్నారు. మొదటి జాబితాలో అక్రిడేషన్ అందుకోనివారితో పాటు రెండోజాబితాలో పేర్లున్న వారికి వారం రోజుల్లో కార్డులు అందజేస్తామని తెలిపారు.

## ఉద్యోగ కల్పన క్యాలెండర్ ప్రకటించాలి

ఎదులాపురం : ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ కల్పన క్యాలెండర్‌ను ప్రకటించడంతోపాటు వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసి ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువతకు న్యాయం చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ, డీవై%ఎఫ్ఐ, టీఏవీఎస్ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్యభవన్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ప్రకటలకు మాత్రమే పరిమితమైందని భర్తీ చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఈ ప్రకటనల కారణంగా నిరుద్యోగులు వేల రూపాయలు ధారపోసి ప్రైవేటు కోచింగ్ సెంటర్లలలో చేరుతున్నారని పేర్కొన్నారు. పొరుగు సేవల, ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడంలో అనుసరిస్తున్న వై%ఖరిని తప్పుపట్టారు. ప్రభుత్వ విధానాలను ఎండగట్టడానికి యువత సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొడసం భీంరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బండి దత్తాత్రి, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, టీఏవీఎస్ పీడీఎస్‌యూ నాయకులు మసీఉల్లాఖాన్, ఏ.కిరణ్, పూసం సచిన్, ఆత్రం కిష్టన్న, కళావతి, రాహుల్, ఐద్వా నాయకులు జమున, మయూరీఖాన్, ఐఎఫ్‌టీయూ వెంకట్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిత్యకల్యాణం



భద్రాచలం : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. తిరుమంజనం నిర్వహించి సుప్రభాతం పలికి ఆరాధన జరిపారు. భక్తులు స్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ విశిష్టతపై వైదిక పెద్దలు చేసిన ప్రవచనం ఆకట్టుకుంది. వైష్ణవ సంప్రదాయంలో విష్వక్సేన పూజ నిర్వహించి పుణ్యాహ వాచనం చేసి కంకణ ధారణ జరిపారు. నిత్య కల్యాణ క్రతువు గురించి అర్చకులు వివరిస్తు మంత్రోచ్ఛారణలకు అనుగుణంగా పూజలు చేశారు. సీతమ్మకు యోక్త్రధారణ చేసి రామయ్యకు యజ్ఞోపవీత ధారణ జరిపారు. మాంగళ్యధారణ పరమానందం కలిగించగా తలంబ్రాల వేడుక కనులకు పండుగైంది. దర్బారు సేవ భక్తిప్రపత్తులను చాటింది. రేపు బంగారు కవచాలంకృతంలో రామయ్య దర్శనం ఉంటుందని ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు తెలిపారు.

## ఒకే రోజు లక్ష మొక్కలు



చిన్నశంకరంపేట: హరితహారం కార్యక్రమంలో భాగంగా ఒకేరోజు లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేసిన చిన్నశంకరంపేట మండలంలోని వివిధ శాఖల అధికారులు పలువురి ప్రశంసలందుకున్నారు. చిన్నశంకరంపేట శివారు ప్రభుత్వ భూమి ఎడ్లోనిదుబ్బలో, 40 ఎకరాల్లో ఎంపీపీ కృపావతి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. వివిధ గ్రామాల ప్రజలు, యువజన, మహిళా సంఘాల సభ్యులు ఇందులో పాల్గొన్నారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో సైతం ఇదేరోజు విస్తారంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేయగా లక్ష లక్ష్యాన్ని పూర్తిచేశారు. గ్రామాల్లో సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో బాల ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. నాటిన ప్రతిమొక్కను రక్షించాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ఎంపీపీ కృపావతి సూచించారు.

## ఇన్వర్టర్లను తక్షణం మరమ్మతులు చేయాలి

కొత్తగూడెం : ఖమ్మం, కొత్తగూడెం భద్రాద్రి జిల్లాల్లోని పలు పీహెచ్‌సీల్లో ఐటీడీఏ ఐఏపీ నిధులు రూ.53 లక్షలతో సోలార్ ఇన్వర్టర్లను ఏర్పాటు చేశారు. ఇవి కొద్ది రోజులకే మరమ్మతులకు గురై మూలనపడ్డాయి. దీంతో ప్రభుత్వం లక్ష్యం నీరుగారింది. నికి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల టీఎస్ఆర్ఈడీజీఎల్ మేనేజర్ శ్రీనివాస్ స్పందించారు. ఆయా పీహెచ్‌సీల్లో మరమ్మతులకు గురైన సోలార్ ఇన్వర్టర్లను సంబంధిత ఏజెన్సీలు తక్షణమే మరమ్మతు చేసి పునరుద్ధరించాలని రాతపూర్వక ఆదేశాలు జారీచేశారు.

# హైదరాబాద్ ప్రాంతీయ వార్తలు

# రైతుల మేలుకే సమన్వయ సమితుల ఏర్పాటు

**మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**



మంచిర్యాల : జిల్లాలో వచ్చే నెల 1 నుంచి 9 వరకు చేపట్టనున్న రైతు సమన్వయసమితుల ఏర్పాటు కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, రైతులు ఐక్యంగా నిర్వహించి విజయవంతం చేయాలని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. హాజీపూర్ మండలం వేంపల్లిలోని పద్మావతి కళ్యాణ మండపంలో జిల్లాలోని జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, మండపరిషత్తు ఉపాధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, రైతులతో రైతుసమన్వయసమితి ఏర్పాటుపై అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రూ.4 వేల చొప్పున రెండు పంటలకు చెల్లించనున్న తరుణంలో రైతుల సమన్వయసమితిలను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనికోసం వ్యవసాయశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు ఐక్యంగా గ్రామ, మండలస్థాయిలో రైతులతో సమావేశం నిర్వహించి గ్రామస్థాయి, మండలస్థాయి సమితులను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా, రాష్ట్రస్థాయిలో రైతుసమన్వయ సమితిలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలోని అన్ని మండలాలకు డిసెంబర్‌లోగా రక్షిత తాగునీటిని సరఫరా చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. దీనికోసం అధికారులతో నిరంతరంగా సమీక్షలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్ మాట్లాడుతూ రైతులను ఐక్యంగా ఉంచేందుకే ఈ సమన్వయసమితిలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో మిషన్‌భగీరథ పథకం పనులతో రహదారులు, పైపులైన్లు నష్టపోయినట్లయితే ఆ పనులను తిరిగి గుత్తేదారులే చేసేలా మంత్రి ఐకే రెడ్డి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు మాట్లాడుతూ తెలంగాణను సస్యశ్యామలంగా ఉంచేందుకే సీఎం కేసీఆర్ రైతుల కోసం ఎంతో శ్రమపడు తున్నారన్నారు. మంచిర్యాల శాసనసభ్యుడు నడిపెల్లి దివాకర్‌రావు మాట్లాడుతూ రైతుసమన్వయ సమితుల ఏర్పాటులో రైతులకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంద న్నారు. మున్సిపాలిటీల పరిధిలో వ్యవసాయం చేసే రైతులకు ఈ పథకం వర్తించేలా చూడాలని ఆయన మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డితో చర్చించి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ, శిశుసంక్షేమ శాఖ రీజనల్ ఆర్గనైజర్ అత్తి సరోజ, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ మూల రాజిరెడ్డి, డీసీఎంఎస్ చై%ర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లాలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, మార్కెట్‌కమిటీ ఛైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంకల్పంతో సిద్ధి కార్యక్రమం

### జిల్లా పరిషత్ ఛైర్మన్ బండారి భాస్కర్

గద్వాల : సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి వ్యవసాయానికి సాగునీటిని అందిస్తేనే వ్యవసాయాభివృద్ధి సాధ్యపడుతుందని జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్ అన్నారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డులో సంకల్పంతో సిద్ధి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అందుకే సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టిపెట్టిందని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడం, ఎరువుల కొరత లేకుండా ఏర్పాట్లు చేయడం వల్ల వ్యవసాయ ఉత్పత్తులు పెరిగేందుకు అవకాశం ఉందన్నారు. పొలాల్లో మట్టి నమూనాలను పరీక్షించి ఫలితాలు అందిస్తే రైతులకు నష్టాలు తగ్గటంతోపాటు అధిక దిగుబడులు వస్తాయని పేర్కొన్నారు. మార్కెట్లలో ధరలు లేనప్పుడు అమ్ముకొని నష్టపోకుండా ఉండేందుకు గోదాములను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. గద్వాల మార్కెట్ ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను ఒకేసారి మార్కెట్లకు తేవడం వల్ల గిట్టుబాటు లభించక నష్టపోతున్నారని పేర్కొన్నారు. అందుకే పంటలను ప్రాసెసింగ్ చేయడం ద్వారా లభించే ప్రయోజనాలను రైతులకు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు కిసాన్ సంపద పథకాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. శీతల గిడ్డంగుల నిర్మాణాలను పెద్దఎత్తున చేపట్టనున్నట్లు చెప్పారు. అలంపూర్ మార్కెట్ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు దేశవ్యాప్తంగా అమ్ముకునే అవకాశం కల్పించేందుకు మార్కెట్లలో ఈనామ్ అమలు చేస్తున్నట్లు చెప్పారు.

ఈ సందర్భంగా రైతులతో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి గోవింద్‌నాయక్, ఉద్యానశాఖ జిల్లా అధికారి సోమిరెడ్డి, జిల్లా పశువై%ద్యాధికారి సూర్యప్రకాష్, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, జిల్లా మత్స్యశాఖ అధికారి మధుసూదన్, వ్యవసాయ అధికారులు, మండలాల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ వచ్చిందే జానపద కళాకారులతో

ఆదిలాబాద్ : తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందంటే అది కేవలం జానపద కళాకారులతోనేనని, తమ గళంతో జనాల్లో చైతన్యం తీసుకొచ్చిన ఘనత వీరిదేనని సంయుక్త పాలనాధికారి కె.కృష్ణారెడ్డి అన్నారు. ప్రపంచ కళల దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రభాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్‌లో నిర్వహించిన జానపద జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాట, మాట, ఆటలతో ఇంకా జనాల హృదయాలు దోచుకుంటున్న జానపద కళాకారులను ప్రభుత్వం ప్రోత్స హిస్తోందని, ఆదరిస్తోందన్నారు. కళాకారులకు పెద్దపీట వేసి 571 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన రాష్ట్రానికే దక్కుతుందన్నారు. కళాకారులు స్థానిక తెలంగాణ తల్లి కూడలి వద్ద ఆటాపాటలతో ఆహుతులను అలరించారు. అక్కడి నుంచి రెవెన్యూ గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శిక్షణ ఐఏఎస్ గోపి, డీఆర్వో శంకర్, జిల్లా పర్యాటక శాఖాధికారి రవికుమార్, వయోజన విద్య ఉపసంచాలకురాలు ఎం.కె.దుర్గాభవాని, జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి నరేందుల భీంకుమార్, సీనియర్ కళాకారులు జీఆర్.కుర్మే, గంగారెడ్డి, లింగాల రాజసమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కట్టిపడేసిన కళాప్రదర్శనలు

జానపద జాతరలో గుస్సాడీ, ధింసా, బుర్రకథ, బోనాలు, కిక్రి వాయిద్యాలతో కళాకారులు ఆహుతులను కట్టి పడేశారు. ఇచ్చోడకు చెందిన శ్రీధర్ బృందం ప్రదర్శించిన గుస్సాడి నృత్యం, తానుబాయి చేసిన ధింసా నృత్యం ప్రేక్షకుల్లో జోష్‌ని నింపాయి. గుడిహత్నూర్, రాంనగర్‌లకు చెందిన గంధం వెంకటేశ్ బృందం తెలంగాణకు హరితహారం, బతుకమ్మ చీరలు, మిషన్ భగీరథ పథకాలను బుర్రకథ ద్వారా వివరించింది. ఆదిలాబాద్‌కు చెందిన మహేశ్వరి బృందం చేసిన బోనాలు పండగ జానపద నృత్యం కార్యక్రమానికే వన్నె తెచ్చింది. అంతరించి పోతున్న కిక్రి వాయిద్యాన్ని ఇప్పటికీ వాయిస్తూ ఈ తరానికి అందిస్తున్న కళాకారులు పెందూర్ తుకారాం, జగన్నాథంలను ప్రేక్షకులు చప్పట్లతో అభినందించారు.

## పాడిపరిశ్రమతో అన్నదాతల ఆర్థికాభివృద్ధి

### విజయడైరీ ఉపసంచాలకుడు మధుసూదన్‌రావు

తలమడుగు : రైతులు పాడిపరిశ్రమపై దృష్టిసారిస్తే ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని విజయ డె%యిరీ ఉపసంచాలకుడు మధుసూధన్‌రావు అన్నారు. తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామంలోని శబరిమాత ఆలయ ప్రాంగణంలో రైతులతో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సహకార సంఘాల ద్వారా రైతులకు పాడి ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారా లీటర్ పాలకు నాలుగు రూపాయల ప్రోత్సాహకం, పాడి పశువుల రుణాల కోసం, ఇతర సాంకేతిక వనురులైన దాన, లవనమిశ్రమం వంటి రాయితీ పరికరాలు పొందేందుకు సహకార సంఘాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రైతులందరూ ప్రస్తుతం వాణిజ్య పంటలపైనే దృష్టి సారించకుండా దానికి అనుబంధంగా ఉన్న పాడిపరిశ్రమను చేపడితే ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని వివరించారు.

కాలం కలిసిరాక పంటలను నష్టపోయినా పాడి అండగా నిలుస్తోందన్నారు. గ్రామస్థులు ఆయనను శాలువ మెమోంటోతో సత్కారించారు. కార్యక్రమంలో సర్పంచి లస్మన్న, ఉపసర్పంచి మడూరి మల్లేష్, గ్రామపెద్ద ముడుపు కేదరేశ్వర్‌రెడ్డి, ఎం.మల్లయ్య, ఆశన్న, నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

## పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం

శాంతినగర్ : హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాకేంద్రంలోని బస్టాండ్ ప్రాంత ప్రధానరహదారి వెంట ఉన్న మున్సిపల్ స్థలాల్లో పూలమొక్కలను నాటి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని జిల్లా అటవీశాఖ అధికారి కొండల్‌రావు అన్నారు.

పట్టణంలోని బస్టాండ్ ప్రాంత ప్రధానరహదారిని ఆనుకొని పురపాలక సంఘం వారు ఫెన్సింగ్ చేసి ఉంచిన స్థలాల్లో మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ సమక్షంలో గుంతలు తవ్వించారు. ఆయన మాట్లాడుతూ మంత్రి జోగురామన్న ఆదేశానుసారం బస్టాండ్ ప్రాంతంలో ప్రధాన రహదారి వెంట ఆక్రమణలు తొలగించి పూల మొక్కలు, నీడనిచ్చే మొక్కలను జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో నాటుతామన్నారు. పట్టణంలో మున్సి పల్ పరిధిలో ఉన్న గ్రీన్‌బెల్ట్ ప్రాంతాన్ని పూలవనంలా తయారుచేసి ఆహ్లాదకర వాతా వరణాన్ని సృష్టిస్తామన్నారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రవీణ్ మహాజన్, బీట్ అధికారి వి.రవీందర్, తెరాస పట్టణ అధ్యక్షుడు సాజిదోద్దీన్, వార్డు కౌన్సిలర్ కలాల శ్రీనివాస్, తెరాస నాయకులు జంగిలి ప్రశాంత్, అబ్దుల్ అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

## రసాయన రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి

### జిల్లా వ్యవసాయాధికారి పరశురాంనాయక్



కౌడిపల్లి: రసాయన ఎరువులను పూర్తిగా తగ్గించి రసాయనరహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని జిల్లా వ్యవసాయాధికారి పరశురాంనాయక్ తెలిపారు. కౌడిపల్లి మండలం తునికి గ్రామ శివారులోని డాక్టర్ రామానాయుడు గ్రామీణాభివృద్ధి విద్యాసంస్థలో సేంద్రియ సాగుపై రైతుల రెండోవిడత శిక్షణలో పాల్గొని మాట్లాడారు. రసాయనాలను పూర్తిగా తగ్గించి సేంద్రియ సాగు వైపు రైతులను మళ్లించడం కోసమే శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. రసాయన రహిత వ్యవసాయానికి రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడటం వల్ల పంట పొలాలు విష పూరితంగా తయారవుతాయని, కలుషిత ఆహారాన్ని తినడం వల్ల వివిధ రోగాల బారిన పడుతున్నారని గుర్తుచేశారు. జిల్లాలోని 20 మండలాలకు చెందిన రైతులను ఎంపిక చేసి వారం రోజులపాటు శిక్షణనిస్తున్నామని పేర్కొన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని గ్రామాలకు వెళ్లిన తర్వాత మిగతా రైతులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. సేంద్రియ సాగు గురించి నల్గొండ జిల్లాకు చెందిన రైతు సత్తిరెడ్డి తన అనుభవాలను వివరించారు. రిసోర్స్ పర్సన్లుగా సహాయ సంచాలకురాలు ఆదిలక్ష్మీ (కౌడిపల్లి), సురేఖ(నర్సాపూర్) వ్యవహరించారు.

## మిరప విత్తనాల కలకలంపై ఆరా

కొణిజర్ల : మిరప విత్తనాల కలకలంపై వ్యవసాయశాఖ అధికారులు బుధవారం ఆరా తీశారు. పల్లిపాడులోని ఓ రైతును కలిసిన జేడీఏ ఝాన్సీలక్ష్మీకుమారి, ఏడీఏ శోభన్‌బాబు, ఏవో అరుణజ్యోతి సంఘటనపై వివరాలు సేకరించారు. ఏ రకం విత్తనాలు తీసుకున్నది, ఎన్ని ప్యాకెట్లు తీసుకొని నారు పోసింది, ప్రతినిధులు వచ్చి ఎలాంటి ఒప్పందం చేసుకున్నారనే విషయంపై రైతును ప్రశ్నించారు. రైతులకు, సంస్థకు మధ్య అవగాహన కుదరడంతో ఫిర్యాదులు అందడంలేదని వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు.

## తాగునీటి ప్రాజెక్టుకు కోత

చర్ల : చర్ల మండలంలోని తాలిపేరు ఫ్లోరైడ్ రహిత తాగునీటి ప్రాజెక్టుకు ముంపు ముంచుకొచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. తాలిపేరు ప్రాజెక్టు దిగువన నిర్మించిన ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు రక్షణ గాలిలో దీపంలా మారుతోంది. మండల కేంద్రంతో పాటు 20 వేల మంది జనాభాకు తాగునీటిని అందించేందుకు ఈ ప్రాజెక్టును నిర్మించారు. ఏటా ఎగువనే ఉన్న తాలిపేరు ప్రాజెక్టు నుంచి వర్షాల సమయంలో నుంచి పెద్ద ఎత్తున వరద నీరు వస్తోంది. ఈ వరద దాటికి ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు కోతకు గురవుతూ వస్తోంది.

2006లో వచ్చిన భారీ వరదకు ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు ప్రాంతం దెబ్బతింటూ వచ్చింది. అప్పటి నుంచి ప్రాజెక్టు నుంచి భారీస్థాయిలో వచ్చే వరద నీటికి కోతకు గురైన ప్రమాద తీవ్రత పెరుగుతూ వస్తోంది. ఏటా కోతకు గురవుతుండటంతో తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం దాపురిస్తోంది. మిషన్ భగీరథ పుణ్యమాంటూ తాలిపేరు ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు గురించి గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులు పూర్తిస్థాయిలో పట్టించుకోకుండా వదిలేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టులో నిర్వహణ పనులు సైతం సవ్యంగా చేయని పరిస్థితులు నెలకొన్నాయి. కోతలకు గురవుతున్న ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు ప్రాంతం వద్ద ఆదిలోనే రక్షణ చర్యలు తీసుకోకుంటే ముప్పు వాటిల్లే ప్రమాదం నెలకొంది. దీంతో అప్పట్లో రక్షణ గోడ నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. గోడ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపారు. అనంతరం ఈ రక్షణ గోడ గురించి అధికారులు మరిచారు. ఈ క్రమంలో ప్రతీ సంవత్సరం తాలిపేరు జలాశయం నుంచి వచ్చే వరద ప్రవాహంతో ఎప్పటికప్పుడు కోత తీవ్రత పెరుగుతుండటంతో ప్రమాదపు అంచున పడిన ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు రక్షణపై నీలినీడలు కమ్ముకున్నాయి. మరోపక్క తాలిపేరు ప్రాజెక్టు వద్ద మూడు అదనపు గేట్ల నిర్మాణం సాగుతోంది. అదనపు గేట్ల నుంచి వరద నీరు వెళ్లేందుకు ట్రెంచ్ తవ్వారు. ఈ వరద సైతం దిగువనున్న ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టుకు ప్రాంతానికి తాకడంతో మరింత ముప్పు వాటిల్లబోతోంది. ఇకనైనా అధికారులు స్పందించి రక్షణ గోడ నిర్మించేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రక్షణ గోడ నిర్మించాలి: రామగిరి అరుణ్

మండల కేంద్రంలో వేలమందికి తాగునీటిని అందించే ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు రక్షణను గాలికి వదిలేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిర్వహణ సైతం అస్తవ్యస్తంగా మారింది. తాలిపేరు తాగునీరు ఎంతో రుచిగా ఉంటాయనే భావన ఉంది. అందరూ ఈ నీళ్లు తాగేందుకే ఇష్టపడతారు. అలాంటి ప్రాజెక్టుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అధికారులు. ఇకనైనా రక్షణ గోడ నిర్మించేలా అధికారులు చొరవ చూపాలి.

రక్షణకు చర్యలు తీసుకోవాలి: ఇరసవడ్ల సతీశ్

ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు రక్షణకు చర్యలు తీసుకోవాలి. మంచినీటి ప్రాజెక్టుపై గ్రామీణ మంచినీటి విభాగం అధికారులు నిర్లక్షం వీడాలి. వేలమందికి తాగునీటిని అందించే ప్రాజెక్టును రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. మిషన్ భగీరథకు ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టుకు ముడిపెట్టకుండా అధికారులు రక్షణ చర్యలు తీసుకోవాలి.

# విజయభాను

## సంపాదకీయం

### ట్రంప్ ప్రకటన ఆలోచనీయమే

మన ప్రయోజనాల పరిరక్షణకు సొంత విధానాలను ఏమేర అనుసరించగలదనేది ప్రధానం. అమెరికా పాకిస్థాన్‌ను దూరంగా పెట్టి, భారత్‌కు మద్దతు ఇవ్వడం పట్ల మన విదేశాంగ మంత్రిత్వ శాఖ హర్షం వెలిబుచ్చింది. కానీ ఈ మద్దతు వెనుక గల ఉద్దేశాన్ని కూడా గ్రహించాలి. భారత్‌ను సైనికంగా అఫ్ఘానిస్థాన్ రొంపిలోకి దింపే ప్రమాదం ఉన్నది. ఇప్పటికే నామమాత్రంగా ఉన్న సైనిక సహకారాన్ని పెంచే విధంగా ఒత్తిడి తేవచ్చు. నాటోయేతర మిత్రపక్షంగా దక్షిణాసియాలో అమెరికా ప్రయోజనాలను కాపాడటం భారత్ బాధ్యతగా మారిపోవచ్చు. అందువల్ల భారత్ జాగ్రత్తగా వ్యవహరించాలి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల ప్రకటించిన దక్షిణాసియా విధానం ప్రచ్ఛన్న యుద్ధానంతరం మారిన పరిస్థితులకు అనుగుణంగా ఉన్నది. పాకిస్థాన్‌ను ఇరుకున పెట్టి భారత్‌వైపు స్పష్టమైన మొగ్గును ప్రకటించింది. కానీ అఫ్ఘానిస్థాన్ విధానమే ఆశ్చర్యం కలిగిస్తున్నది. ట్రంప్ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో అఫ్ఘానిస్థాన్‌లో సైనిక చర్యకు వ్యతిరేకంగా మాట్లాడారు. ప్రజాభిప్రాయం కూడా అఫ్ఘానిస్థాన్‌లో యుద్ధానికి త్వరగా ముగింపు పలకాలనే రీతిలో ఉన్నది. కానీ అధికారం చేపట్టిన తరువాత ఇప్పుడు మరింత మొండి వైఖరిని ప్రదర్శిస్తున్నారు. అఫ్ఘానిస్థాన్ నుంచి నిర్ణీత కాల వ్యవధిలో దళాలను ఉపసంహరించుకోవాలనేది ఇప్పటివరకు అనుసరిస్తున్న విధానం. అది ఎప్పుడు సాధ్యమవుతుందో తెలువదు కానీ, సాధ్యమైనంత తొందరగా ఆ యుద్ధం నుంచి బయటపడాలనే అభిప్రాయమే బలంగా ఉండేది. కానీ ఇప్పుడు ట్రంప్ నిర్ణీత కాల వ్యవధి అంటూ ఏమీ ఉండదని అంటున్నారు. అక్కడి పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రంప్ ఈ నిర్ణయానికి రావడానికి కూడా కారణం ఉన్నది. ఇరాక్ లో మాదిరిగా తమ దళాలను ఉపసంహరించుకుంటే ఆ శూన్యాన్ని ఉగ్రవాద శక్తులు భర్తీ చేస్తాయనే ఆందోళన అమెరికాకు ఉన్నది. కానీ అమెరికా ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉన్నది. సంక్షేమ విధానాలు సన్నగిల్లిపోతున్నాయి. ఈ నేపథ్యంలో యుద్ధ వ్యయాన్ని ఎట్లా భర్తీ చేస్తారనేది పెద్ద సమస్య. యుద్ధం మొదలుపెట్టారు కనుక లబ్ధి జరిగే రీతిలో గౌరవంగా బయటపడాలి. కానీ గతంతో పోలిస్తే తాలిబన్లు అఫ్ఘానిస్థాన్ అంతటికీ విస్తరించారు. అటు ఇరాన్ ఇటు చైనా, రష్యా కాచుకొని ఉన్నాయి. ఈ పరిస్థితులలో యుద్ధభారాన్ని మిత్ర పక్షాలపై మోపాలనేది ట్రంప్ ఆలోచనగా కనిపిస్తున్నది. అమెరికాతో భారత్‌కు వాణిజ్య మిగులు ఉన్నది కనుక, అఫ్ఘానిస్థాన్ అభివృద్ధికి తోడ్పడాలని ట్రంప్ పక్కా వ్యాపారి తరహాలో వ్యాఖ్యానించడం గమనార్హం. అఫ్ఘానిస్థాన్ మధ్య ఆసియా, దక్షిణాసియా, పశ్చిమాసియాలో ప్రాబల్యం కాపాడుకోవడానికి కీలకం. కానీ అఫ్ఘానిస్థాన్- పాకిస్థాన్ ప్రాంతం తాలిబన్లు, ఐఎస్ తదితర ఉగ్రవాద వర్గాలకు కేంద్రంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌ను నియంత్రించడానికి అమెరికా ప్రయత్నిస్తున్నది. మరోవైపు భారత్‌ను మెప్పించడానికి ప్రయత్నిస్తున్నది. కశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న హిజ్బుల్ ముజాహిదీన్ సంస్థను ఉగ్రవాద సంస్థగా గుర్తించింది. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేద్దామనే ఆకాంక్షను ట్రంప్ వ్యక్తం చేశారు. అఫ్ఘానిస్థాన్ వ్యూహంలో భారత్ కలిసి రావాలని కోరుకుంటున్నది. భారత్ ఇప్పటికే అఫ్ఘానిస్థాన్‌లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టింది. 2001 నుంచి ఇప్పటివరకు మూడు వందల కోట్ల డాలర్ల మేర ఆర్థిక సహాయం అందించింది. రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులతో పాటు పార్లమెంటు భవనాన్ని కూడా నిర్మించి పెట్టింది. ఇకముందు కూడా పునర్నిర్మాణంలో భారత్ తోడ్పాటు ఉంటుంది. కానీ ట్రంప్ ఆశిస్తున్నది అంతకుమించిన సైనిక సహాయం. భారత్ ఇప్పటికే అఫ్ఘానిస్థాన్‌కు నాలుగు సైనిక హెలికాప్టర్లను సమకూర్చింది. భారత్ నుంచి మరింత సైనిక మద్దతు కావాలని అమెరికా సైనిక కమాండర్ జాన్ నికల్సన్ గత ఏడాది కోరారు. కానీ అఫ్ఘానిస్థాన్ యుద్ధం మొదలు పెట్టి పదహారేండ్లు అవుతున్నది. నాటో దేశాలు సైనికంగా, ఆర్థికంగా భారీగా నష్టపోయాయి. అమెరికా, యూరప్ దేశాలలోని ప్రజలు అఫ్ఘానిస్థాన్ పోరాటం పట్ల వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నట్టు తాజా సర్వేలు సూచిస్తున్నాయి. పాకిస్థాన్ ప్రచ్ఛన్న యుద్ధకాలమంతా అమెరికా మిత్రదేశంగా ఉన్నది. భారత్ సోవియెట్ యూనియన్‌తో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నది. ఈ మైత్రి అంతర్జాతీయ రంగంలో బల ప్రదర్శనకు, దౌత్య విధానాలకే పరిమితం కాదు. అమెరికా సూచించిన ఆంతరంగిక, ఆర్థిక విధానాలు పాకిస్థాన్‌ను కల్లోల భరితం చేశాయి. భారత్ సోవియెట్ యూనియన్ వైపు మొగ్గు చూపినప్పటికీ, అలీన విధానాన్ని వదిలిపెట్టలేదు. స్వావలంబన, సంక్షేమ విధానాలను కూడా అనుసరించి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించింది.

## హార్వే నష్టం.. రూ.3లక్షల కోట్లు



పారిస్: ఎడతెరిపిలేని వర్షాలు.. వరదలు.. దీనికి తోడు బలమైన గాలులు.. నదులను తలపిస్తున్న రోడ్లు.. నీటమునిగిన భవనాలు.. ఇది గత ఐదురోజులుగా అమెరికాలోని టెక్సాస్ రాష్ట్ర ప్రజల పరిస్థితి. టెక్సాస్ రాష్ట్రాన్ని హార్వే హరికేన్ వణికిస్తోంది. హార్వే ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా టెక్సాస్‌లోని హ్యూస్టన్, దాని పరిసర ప్రాంతాలు సముద్రాలను తలపిస్తున్నాయి. ఈ ప్రకృతి విపత్తులో ఇప్పటికే 30 మంది ప్రాణాలు కోల్పోయారు. కాగా.. హార్వే ధాటికి టెక్సాస్ రాష్ట్రం ఆర్థికంగా భారీగా నష్టపోయినట్లు తెలుస్తోంది. టెక్సాస్‌లో హార్వే నష్టం 58బిలియన్ డాలర్ల(భారత కరెన్సీలో దాదాపు రూ.3లక్షల కోట్లు) వరకూ ఉంటుందని జర్మనీకి చెందిన విపత్తు విశ్లేషణ సంస్థ ఒకటి వెల్లడించింది.

వరద నష్టం 58 మిలియన్ డాలర్ల వరకూ ఉంటుందని అంచనా. 1990 నుంచి టెక్సాస్‌కు అత్యంత నష్టం మిగిల్చిన తొమ్మిదో జాతీయ విపత్తు ఇది అని జర్మనీలోని సెంటర్ ఫర్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ రిస్క్ రెడక్షన్ టెక్నాలజీ(సీఈడీఐఎం) నివేదిక రూపొందించింది. అమెరికా ఆర్థిక విశ్లేషణ సంస్థ నుంచి డేటాను తీసుకుని సీఈడీఐఎం ఈ నివేదికను తయారుచేసింది. ప్రస్తుత వరదల ధాటికి అనేక భవనాలు నీట మునిగాయని, కొన్ని ధ్వంసమయ్యాయని పేర్కొంది. చాలా వాటిని మళ్లీ నిర్మించాల్సిన అవసరం కూడా ఉందని నివేదికలో తెలిపింది. గత ఐదురోజులుగా టెక్సాస్‌లో భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించాయి. వేలాది ఇళ్లలోకి వరద నీరు పోటెత్తింది. దీంతో అధికారులు సహాయకచర్యలు చేపట్టి వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గత శుక్రవారం నుంచి బుధవారం వరకు 132 సెం.మీల వర్షపాతం నమోదైంది. ఇంత భారీ వర్షం కురవడం అరుదైన రికార్డుగా జాతీయ వాతావరణ సేవల అధికారులు వెల్లడించారు. కాగా.. గురువారం హరికేన్ క్రమంగా బలహీనపడే అవకాశంగా ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## నష్టాల్లోంచి.. లాభాల్లోకి..




ముంబయి: దేశీయ సూచీలు గురువారం లాభాలతో ముగిశాయి. ఆగస్ట్ డెరివేటివ్స్ సెటిల్మెంట్ల నేపథ్యంలో ఆరంభ ట్రేడింగ్‌లో సూచీలు కాస్త తడబడినా.. చివర్లో కొనుగోళ్లు జరగడంతో లాభాలను సాధించాయి. సెన్సెక్స్ 80 పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ మళ్లీ 9,900 మార్క్‌ను దాటింది.

అంతర్జాతీయ మార్కెట్ల సానుకూలతతో క్రితం సెషన్లో బలంగా పుంజుకున్న సెన్సెక్స్.. గురువారం నాటి ట్రేడింగ్ ఆరంభంలో 43 పాయింట్లు కోల్పోయి 31,603 వద్ద బలహీనంగా ప్రారంభమైంది. ఆగస్టు డెరివేటివ్స్ ముగింపు నేపథ్యంలో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీ ఒత్తిడికి గురైంది. అయితే మధ్యాహ్నానికి కొనుగోళ్లు పెరగడంతో కోలుకున్న సూచీ.. చివరకు 84 పాయింట్లు లాభపడి 31,730 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 33 పాయింట్ల లాభంతో 9,918 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 63.91గా కొనసాగుతోంది.

ఎన్ఎస్ఈలో విప్రో, మారుతి సుజుకీ, టాటాపవర్, రిలయన్స్, బజాజ్ ఆటో షేర్లు లాభపడగా.. బాష్ లిమిటెడ్, భారతీ ఇన్‌ఫ్రాటెల్, కోల్‌ఇండియా, ఇన్ఫోసిస్, అరబిందో ఫార్మా షేర్లు నష్టపోయాయి.

## ఆచార్య గంగప్పకు తెలుగు పురస్కారం ప్రదానం

గుంటూరు : స్థానిక హిందూ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవ సభ జరిగింది. సభకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.గౌరీశంకర్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఆచార్య గంగప్పకు తెలుగు పురస్కారం అందించారు. సన్మానాన్ని అందుకొన్న ఆచార్య గంగప్ప మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు వ్యవహారిక భాషకు జీవం పోసి తెలుగును రక్షించటానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు.

తెలుగు భాష పరిరక్షణ అనేది కేవలం ఒక్క భాష రక్షణ మాత్రమే కాదని, భాష రక్షణతో సంస్కృతి, సంప్రదాయాలు పది కాలాల పాటు ముందు తరాలకు అందుతాయన్నారు. ఈ ఒక్క విషయాన్ని నేటి యువతరం తల్లిదండ్రులు పెద్దలు గమనించి తెలుగును రక్షించుకోవటం తమ భాధ్యతగా భావించాలన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం తెలుగు రక్షణ విషయంలో పొరుగు రాష్ట్రాలను చూసైనా కొన్ని మంచి పనులు చేస్తే బాగుంటుందని, తమిళ, కర్ణాటక రాష్ట్రాలలో మాతృ భాషకు ఆయా ప్రభుత్వాలు చాలా గొప్పగా ప్రోత్సాహాన్నిస్తున్నాయన్నారు. కళాశాల పాలక మండలి కార్యదర్శి మాజేటి వెంకట రామకోటి ముత్యాలు మాట్లాడుతూ తెలుగు జాతి భాష ఆధారంగా ఉండే గొప్ప జాతి, ఆ భాష నశిస్తే అన్నీ ఇబ్బందులేనన్నారు. భాషతో పాటు సంస్కృతిని, సామాజిక చైతన్యాన్ని కలిగించే శతక పద్యాలను నేర్చుకోవాలన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ వై.గౌరీశంకర్, వైస్‌ప్రిన్సిపాల్స్ కె.జాన్‌మోహన్, వి.భారతి, తెలుగు అధ్యాప కులు నారపరాజు రామకృష్ణ, సంస్కృత శాఖ అధిపతి డాక్టర్ డీ.ఎన్.దీక్షిత్, హిందీ శాఖాధిపతి డాక్టర్ విజయకుమార్, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె.వి.ఎస్.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతి ప్రదానం చేశారు.

## కవి సమయం

### ఆశల పల్లకి

ఆ, క్షణంకై - ఆ, ఒక్కక్షణంకై;
ఈ క్షణాలు - ఈ అన్వేషణ
ఈ ఆరాటం - ఈ ఆర్భాటం
నిండు నూరేళ్ల జీవితం కావాలని
ఆ కాంక్ష - ఆ కాంక్ష - ఆ కాంక్ష
ఎక్కడున్నదో! నా పిట్టా!
ఎక్కడున్నదో ! నా గుట్టా! అని
వేదికి, వేదికి, వేదికి ఎన్నుకున్నా!
వివాహా మహోత్సవం ఏర్పాట్లు చేసుకున్నా! ... ॥ఈ క్షణం॥
బందు మిత్రులను - ఆడపడ్చులను
ఆహ్వానించుకున్నా!
తోటి పెళ్లి తతంగాలు జరుపుకున్నా!
వేది పండితుతుల శోత్రాలతో,
మంగళ వాయుద్వాలతో,
అక్షింతాల - ఆశ్వీరవాదాలతో,
మూడుముళ్లు కట్టా! ... ॥ ఆ క్షణం॥
పసుపుబొత్తుల - బ్రహ్మముడులతో
అగ్నిసాక్షిగా ఉండాలని - అగ్నిహోమము చుట్టూ;
చిలకట్టు కట్టె చిలక - చిటికిన వ్రేళ్లు పట్టుకొని
ఏడడుగులు నడ్చుకున్నా!
ముత్యాల తలంబ్రాల ముచ్చట్లు జరుపుకొన్నా!
ఆశల పల్లకి ఎక్కి ఊరేగించుకున్నా!
...॥ఆ క్షణం॥

రచయిత
యల్.సిద్ధు
7702977293

## పంచాంగం

మాసం : భాద్రపద ; తిథి : శుద్ధ దశమి ఉ.6,23;
పూర్వాషాడ పూర్తి మ.వ.3.28ల 5.14


శుక్రవారం
01-09-2017

**మేషం** : చేతివృత్తుల వారికి అంతంతమాత్రంగానే ఉంటుంది.ఖర్చులు మీ రాబడికి తగినట్లుగానే ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి తగాదాలు కొత్తమలుపు తిరుగుతాయి. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ యత్నం ఫలిస్తుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి సామాన్యం. **వృషభం** : రావలసిన ధనం అందటంతో తనఖా పెట్టిన వస్తువులు విడిపించుకుంటారు. ఎదుటివారు మీ మాటలను తప్పుగా అర్థం చేసుకుంటారు. గృహంలో ఒక శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. పిల్లలు, ప్రియతములతో కలసి విందులు, వేడుకలలో పాల్గొంటారు. స్త్రీలకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **మిథునం** : బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగిస్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. అనుకోని బకాయిలు వసూలవుతాయి. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం. ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించండి. **కర్కాటకం** : వృత్తి, ఉద్యోగాలందు ఉన్న వారికి ఆదాయం బాగుంటుంది. ఆర్థిక పరిస్థితి ఆశా జనకంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా సాగుతాయి. మిత్రుల సహకారంతో కొన్ని సమస్యలు పరిష్కార మవుతాయి. బాకీలు వసూలవుతాయి. సంఘంలో మీకు మంచి పేరు, ఖ్యాతి లభిస్తుంది. కుటుంబానికి మనశ్శాంతి లభిస్తుంది. **సింహం** : ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొ న్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి. కొత్తగా చేపట్టిన వ్యాపా రాల్లో లాభాలు పొందుతారు. పాత సమస్యలు మీకు అనుకూలించగలవు. టెక్ని కల్, కంప్యూటర్, ఎలక్ట్రానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. నూతన పరిచయాలు ఏర్పడతాయి. **కన్య** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అను కూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. **తుల** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. **వృశ్చికం** : ఉద్యోగస్తులకు పై అధికారులవల్ల ఒత్తిడి, చికాకులు ఎక్కువవుతాయి. విద్యార్థుల ఆలోచనలు పక్క దారి పట్టేందుకు ఆస్కారం ఉంది. అనవసరపు వివాదాల్లో తలదూర్చి సమస్యలు తెచ్చుకోకండి. స్థిరాస్తికి సంబంధించిన చర్చలు సత్ఫలితాలను ఇవ్వగలవు. ప్రైవేటు సంస్థల్లోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం కానవస్తుంది. **ధనుస్సు** : దంప తుల మధ్య చిన్న చిన్న అభిప్రాయబేధాలు తలెత్తుతాయి. అర్థాంతరంగా ఆపివేసిన పనులను పూర్తి చేస్తారు. ఆత్మీయుల నుంచి శుభాకాంక్షలు అందుకుంటారు. పీచు, నార, ఫోమ్, లెదర్ వ్యాపారస్తులకు మందకొడిగా ఉండును. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. మీ ఆంతరంగిక విషయాలను గోప్యంగా ఉంచటం మంచిది. **మకరం** : ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉమ్మడి వ్యాపారులకు ధన నష్టం కలిగే అవకాశం ఉంది. స్థిర చరాస్తుల విషయంలో జాగ్రత్త అవసరం. దంపతుల మధ్య అవగాహనా లోపం. రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. లాటరీ వ్యాపా రస్తులకు సంతృప్తి కానవస్తుంది. **కుంభం** : స్త్రీలకు కాళ్లు, తల, నరాలకు సంబంధించిన చికాకులు అధికంఅవుతాయి. చిట్స్, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశా లను సద్వినియోగం చేసుకోవటం మంచిది. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. **మీనం** : సహోద్యోగులు, సన్నిహితులతో సమా వేశం నిరాశా జనకంగా ముగుస్తుంది. స్త్రీలకు ఆరోగ్యంలో మెలకువ అవసరం. ఇప్పటిదాకా విరోధు లుగా ఉన్న వ్యక్తులను సుముఖం చేసుకోగలుగుతారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు.

## శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

### సంకీర్తన

రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపించాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహించడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీతవృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీనజాతివాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్యవంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామచంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రీతరక్షణ వల్ల లభించినయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తి గలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్నవాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరింపచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవంతుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్నవాడు, ఆశ్చర్యకరమైన కాంతిగలవాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా -సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ- భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది. వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి. మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమాన మైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసినవాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసే వాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## సెప్టెంబరు 4న
# కళా ఉత్సవం-2017 పోటీలు

బాలసముద్రం : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పరిధిలో విద్యార్థులకు సెప్టెంబరు 4న కళా ఉత్సవం - 2017 పేరుతో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించ నున్నట్లు డీఈవో సున్నం శ్రీనివాసాచారి, పోటీల నోడల్ అధికారి, డైట్ కళాశాల ప్రిన్సిపల్ వి.రవికుమార్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఉత్సవ నిర్వహణపై హన్మకొండ డె%ట్ కళాశాలలో సమావేశం నిర్వహించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ అనే నినాదంతో సంగీతం, నృత్యం, నాటికలు, దృశ్యకళ, చిత్రలేఖనం, శిల్పం, క్రాఫ్ట్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు.

ఆసక్తిగల వారు సెప్టెంబరు 1వ తేదీ లోపు తమకు వివరాలు పంపాలన్నారు.

4న డైట్ కళాశాలలో ఉదయం 9గంటలకు చిత్రలేఖనం, క్రాఫ్ట్, జానపద శిల్పకళ, నృత్య పోటీలు...

అదే రోజు మధ్యాహ్నం 2గంటలకు నాటికలు, సంగీతం అంశాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు.

# పాత పింఛను విధానం పునరుద్ధరించాలి




మెదక్: ఉద్యోగులకు నష్టం కలిగించే సీపీఎస్ రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని ఆలిండియా బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్(ఏఐబీఈఎస్ఎస్) జిల్లా కన్వీనర్ చాందిరాం డిమాండ్ చేశారు. స్థానిక ర.భ.శాఖ అతిథిగృహంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబరు 1న తలపెట్టిన సామూహిక సెలవుకు తమ సంఘం సంపూర్ణ మద్దతిస్తోందని ప్రకటించారు. బంజారా ఉద్యోగులంతా సెలవు పెట్టి కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో పాల్గొనాలని తీర్మానించినట్లు చెప్పారు. ఏఐబీఈఎస్ఎస్ జిల్లా కోకన్వీనర్ సామ్యానాయక్ మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా సాచివేత ధోరణి విడనాడి సీపీఎస్ విధానం రద్దుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం బాధ్యులు కిషన్, రథన్, హీరాలాల్, చరన్, రవి, సత్యనారాయణ, సుభాష్, శంకర్, లోక్యానాయక్, గోపాల్, దేవ్లా, గణేష్ పాల్గొన్నారు.

రామాయంపేట: సెప్టెంబరు 1న చేపట్టబోయే సామూహిక సెలవును విజయవంతం చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణీద్‌కుమార్ పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. 2004 సెప్టెంబరు 1 నుంచి అమలులోకి వచ్చిన సీపీఎస్ విధానం వల్ల రాష్ట్రంలో 1.25 లక్షల మంది ఉద్యోగులు అభద్రత భావంతో ఉన్నారని, వారి కుటుంబాల భవిష్యత్తుకు భరోసా లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సీపీఎస్ రద్దు చేసి 1980 నాటి పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రామాయంపేట, నిజాంపేట అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్‌గౌడ్, నవీన్‌రత్నాకర్, వినయ్‌కుమార్, హరిప్రసాద్, రషీద్, కర్ణాకర్, నాగేందర్, శ్రీకాంత్, శేఖర్, సంతోష్, స్వామి తదితరులు ఉన్నారు.

# శతశాతం శౌచాలయాల నిర్మాణం పూర్తి చేయాలి



వెల్దుర్తి: సెప్టెంబరు 10వ తేదీలోగా వందశాతం శౌచాలయాల నిర్మాణం పూర్తి చేయాలని, ఈ విషయంలో అధికారులెవరూ నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా కలెక్టర్ భారతి హోళికెరి అన్నారు. వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ హరితహారం, వందశాతం మరుగుదొడ్ల నిర్మాణంపై జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. గ్రామాలవారీగా ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచులతో నిర్వహించిన ఈ సమావేశంలో గ్రామాలవారీగా మరుగుదొడ్ల లక్ష్యం, ఎన్ని నిర్మించారు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితిలో నిర్దేశిత గడువులోగా లక్ష్యం పూర్తి చేయాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలం లేనివారికి ప్రభుత్వ స్థలంలో నిర్మించి అప్పగించాలని పేర్కొన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ముందుకురాని వారిపై చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. హరితహారం అమలు తీరుపై కూడా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఏఏ గ్రామాల్లో ఎన్ని మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఎన్ని మొక్కలు నాటారు. ఎన్ని మొక్కలకు జియో ట్యాంగింగ్ చేశారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. లక్ష్యం మేరకు మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయాలని, వెనువెంటనే జియో ట్యాంగింగ్ చేయాలని సూచించారు. వర్షాలు కురిసినప్పుడు తప్పకుండా మొక్కలు నాటించాలన్నారు. అలాగే గ్రీన్ బ్రిగేడియర్లను నియమించాలని సూచించారు. తూతూ మంత్రంగా ఎవరివో పేర్లు రాసి గ్రీన్ బ్రిగేడియర్ల నియామకం పూర్తి చేస్తే బాగుండదని, తప్పకుండా నియామకం అయినవారికి సమాచారం అందించడంతో పాటు పనిచేసే వారికే బాధ్యతలను అప్పగించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ఆవరణల్లో తప్పకుండా మొక్కలు నాటించాలన్నారు. అటవీ ప్రాంతాల్లో మొక్కలు నాటడానికి అనుమతి వచ్చినందున స్థల సమస్య ఉండదని అన్నారు. హరితహారం, శౌచాలయాల సమాచారం సరిగా ఇవ్వని క్షేత్ర సహాయకులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిచేసే ఉద్దేశం లేకపోతే ఇంటికి వెళ్లండి, ఇతరులతో పని చేయించుకుంటామని అన్నారు. రాష్ట్రంలో ఇతర జిల్లాల కంటే మనమేం తక్కువ కాదని, ప్రభుత్వ పథకాలను అమలు చేసి సత్తా చాటుదామని ఉత్సాహపరిచారు. సమావేశంలో వెల్దుర్తి, మాసాయిపేట, మెల్లూరు సర్పంచులు మోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పుష్పమ్మ, తూప్రాన్ ఆర్డీవో మధు, మండల ప్రత్యేక అధికారి కృష్ణన్, తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, ఏపీవో శ్వేత, గిర్దావర్ రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి: భాజపా




మెదక్ : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్‌రావు డిమాండ్ చేశారు.

బీజేవైఎం మెదక్ అసెంబ్లీ సోషల్ మీడియా వర్క్‌షాప్ స్థానిక మంజీరా గార్డెన్స్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విమో చన దినోత్సవాన్ని అధికారి కంగా జరపాలని ఉద్యమ సమయంలో డిమాండ్ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, నేడు అధికారంలోకి రాగానే ఎంఐఎంకు తొత్తుగా మారి నిర్వహించడం లేదని దుయ్యబట్టారు. మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల్లో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నారని, అదే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా జరపకపోవడం శోచనీయమన్నారు.

ప్రధాని మోదీ పాలన గత ప్రధానమంత్రుల పాలన కంటే భిన్నంగా ఉందని, అవినీతిని రూపు మాపేం దుకు, నల్లధనాన్ని వెలికి తీసేందుకు పెద్దనోట్లను రద్దు చేశారని తెలిపారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ స్థానాల్లో పార్టీ పోటీ చేస్తుందని, అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

సమావేశంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు చోళ రాంచరణ్‌యాదవ్, సోషల్‌మీడియా రాష్ట్ర కన్వీనర్ వెంకట్‌రమణ, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, బాధ్యులు రాజ్‌అరుణ్, భాస్కర్‌రెడ్డి, అప్పాలసునీల్, గంగమోహన్, శ్రీపాల్, నర్సింగ్, రాహుల్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# జనవరి నాటికి ఇంటింటికీ నీరు

### మూడు జిల్లాల సమీక్ష సమావేశంలో మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట: ఎట్టి పరిస్థితుల్లో జనవరి మొదటికి ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇవ్వాల్సిందేనని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. అందుకనుగుణంగా పాలనాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. బుధవారం ఆయన సూర్యాపేట జిల్లా పాలనాధికారి కార్యాలయంలో యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్గొండ జిల్లాల కలెక్టర్లు అనితా రామచంద్రన్, సురేంద్రమోహన్, గౌరవ్ ఉప్పల్ జేసీలు, రవినాయక్, సంజీవరెడ్డి, నారాయణరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మిషన్ భగీరథ పనులపై సమీక్ష నిర్వహించారు. పనుల ప్రగతిని తెలుసుకున్నారు. మూడు జిల్లాల్లోని పరిస్థితి విడివిడిగా సమీక్షించారు. పనులు జరుగుతున్న తీరు, గుత్తేదారుల పరిస్థితి, పథకం అమల్లో ఆటంకాలను వారి నుంచి రాబట్టారు. పనులు అనుకున్న విధంగానే సాగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ముందుగా అనుకున్న గడువు కన్నా ఏడాదిన్నర ముందే పథకాన్ని రాష్ట్రమంతటా ప్రారంభించడానికి సంకల్పించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నూతనంగా ఏర్పాటైన జిల్లాలు, డివిజన్లు, మండలాలు శరవేగంగా అభివృద్ధి వె%పు పరుగులు తీస్తున్నాయని వివరించారు. వాటికనుగుణంగా ప్రజలకు అవసరమైన ప్రతిచోటా నూతన ఓహెచ్ఎస్ఆర్ సామర్థ్యం, పైపులైన్లు, అంతర్గత పైపులైన్ల దూరాలను పెంచేందుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. జిల్లాలో ఉన్న ప్రతి తండా, కాలనీకి సైతం నల్లాలు ఏర్పాటు చేయాలని కోరారు. పైపులైన్ల ద్వారా నీరందించే వెసులుబాటు ఉన్న చోట కూడా ట్యాంకులు మంజూరైతే వాటి నిర్మాణాన్ని నిలిపేయాలన్నారు. మిషన్ 2040ను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా పనులు చేస్తున్నట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షించాలన్నారు. పనులు జరుగుతున్న ప్రాంతాలను తరచూ పరిశీలించేలా కార్యక్రమాలను రూపొందించుకోవాలని సూచించారు. గుత్తేదారులు, పథకాన్ని పర్యవేక్షిస్తున్న అధికారులను నిశితంగా గమనిస్తూ.. పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి అధికారుల నుంచి రోజువారీ నివేదికలు తెప్పించుకోవాలన్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 60 నుంచి 70 శాతం పనులు పూర్తయినట్లు చెప్పారు. ఆయా జిల్లాలో అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన ఇసుకను ప్రభుత్వ పనులకు కేటాయించాలని సూచించారు. పులిచింతల ముంపు నిర్వాసితులకు నీరు అందించాలన్నారు.

రైతు సమాఖ్యల ఏర్పాటుకు చర్యలు

ఉమ్మడి జిల్లాలో త్వరితగతిన రైతు సమాఖ్యల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అందులో భాగంగా సీఎం వివిధ పథకాలను ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. వచ్చే యాసంగి నుంచి రైతులకు ఎకరానికి రూ.4 వేల చొప్పున ఎరువుల కోసం సహాయం అందించే పథకానికి శ్రీకారం చుడతామన్నారు. రైతులే తమ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించుకునే స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. రైతుల సమస్యలను రైతులే పరిష్కరించుకునేలా వారిని బలోపేతం చేస్తామన్నారు. సీఎం ఇటీవలే రాష్ట్రస్థాయిలో రైతు సమన్వయ కమిటీని నియమించుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కమిటీల ఏర్పాటు చేసే మహత్తర కార్యక్రమానికి సూర్యాపేట నుంచి నాంది పలకలన్నారు. మూడు జిల్లాల వ్యవసాయాధికారులు హరినాథ్‌బాబు, జ్యోతిర్మయి, నరసింహారావులతో ఈ విషయమై ప్రత్యేకంగా చర్చించారు. రెవెన్యూ గ్రామస్థాయిలో 15 మంది, మండలస్థాయిలో 24 మంది, జిల్లాస్థాయిలో 24 మంది సభ్యులకు రైతు సమన్వయ కమిటీల్లో స్థానం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారాన్ని పాలనాధికారులు పర్యవేక్షించాలని కోరారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో జరిగే కమిటీల ఎంపికల్లో సామాజిక సమతుల్యత, పారదర్శకత పాటించేలా చూడాలని ఆదేశించారు.

ఉమ్మడి నల్గొండ జిల్లావ్యాప్తంగా గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, జేసీలను ఆయన కోరారు. రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూప్రక్షాళన కార్యక్రమానికి సన్నద్ధం కావాలని సూచించారు. రెవెన్యూ సదస్సుల ఆధారంగానే గ్రామస్థాయిలో రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టాదారు పాసు పుస్తకాల కోసం రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు. సమగ్ర రికార్డుల ప్రక్షాళన తర్వాత భూ యాజమానులకు కొత్త పాసుపుస్తకాలను అందజేయనున్నట్లు వివరించారు. గ్రామస్థాయిలోని రెవెన్యూ సిబ్బందితో సర్వే నిర్వహించాలని కోరారు. ఉమ్మడి నల్గొండ జిల్లాను ప్రభుత్వ పథకాల అమల్లో అగ్రపథంలో నిలిపేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో డీఆర్వోలు, మిషన్ భగీరథ ఎస్ఈ, ఈఈ, డీఈలు పాల్గొన్నారు.

# పోరాటంతోనే గీత కార్మికుల మనుగడ

మిరుదొడ్డి : గీత కార్మికుల పట్ల ప్రభుత్వ వె%ఖరి మారాలని తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాపని కుమార్‌గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాగౌడ్ పేర్కొన్నారు. మిరుదొడ్డి సీతారామచంద్ర స్వామి కల్యాణ మండపంలో జిల్లా కన్వీనర్ నర్సాగౌడ్ అధ్యక్షతన తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా ప్రథమ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గీత కార్మికుల భవిష్యత్తుకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెరాస ప్రభుత్వ తీరుతో కార్మికులు అన్నివిధాలా అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గౌడ కులవృత్తిని ఆధునీకరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. తమపై అణిచివేత ధోరణి కొనసాగుతోందని నిరసన వ్యక్తం చేశారు. గీత కార్మికుల కోసం ప్రత్యేకంగా రూ.5 వేల కోట్ల నిధులతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు.

సర్దార్ పాపన్నగౌడ్ జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. జనగామ జిల్లాకు పాపన్నగౌడ్ పేరును నామకరణం చేయాలన్నారు. హైదరాబాద్ ట్యాంకుబండ్‌పై పాపన్నగౌడ్ విగ్రహాన్ని నెలకొల్పాలన్నారు. అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నాయకులు భూమాగౌడ్, రాజాగౌడ్, పరుశురాంగౌడ్, అంజాగౌడ్, సురేష్‌గౌడ్, పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జానపద జాతర
### కదలివచ్చిన కళాకారులు

నయింనగర్ : రాష్ట్రంలోని జానపద కళాకారులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ పేర్కొన్నారు. ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని భాషా సాంస్కతిక శాఖ ఆధ్వర్యంలో హన్మకొండలో జానపద జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ జంక్షన్ నుంచి కళాకారులు ఆటపాటలతో పబ్లిక్‌గార్డెన్ వరకు మహార్యాలీ నిర్వహించారు. స్థానిక నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో కళారూపాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వినయ్‌భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో కళాకారులను ఏ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని చెప్పారు. 550 మంది కళాకారులకు ఉద్యోగాలు కల్పించారని, మిగితా వారికి ఇచ్చే దిశగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

ప్రపంచంలో ఎక్కడా లేని కళావె%భవం తెలంగాణలోనే ఉందన్నారు. జోనల్ అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద కళాకారులను గుర్తించి రెండు పడక గదుల ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రూ. 10 లక్షల వరకు రాయితీ రుణాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా కళాకారులను ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం మెజీషయన్ జయకర్ చేసిన ఇంద్రజాల ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.

కార్యక్రమంలో జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చుంచు లింగయ్య, తెలంగాణ సాంస్కతిక సారథి వరంగల్ కో ఆర్డినేటర్ దారా దేవేందర్, పౌరసంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జగన్, కార్పొరేటర్ మిర్యాల్‌కార్ దేవేందర్ పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ప్రగతిపై మంత్రుల సమీక్ష



మహబూబ్‌నగర్ : మిషన్ భగీరథ పథకంలో భాగంగా పైపులైన్లు వేసిన తర్వాత మరమ్మతుల పనులు ఎందుకు చేయడం లేదని సంబంధిత అధికారులు, ఏజెన్సీలపై రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసంపూర్తిగా పనులు చేస్తే గుత్తేదారుల బిల్లులను నిలిపివేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు ఏఈ, డీఈ, ఈఈలు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డ్కా లక్ష్మారెడ్డి, జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ బండారి భాస్కర్, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో కలిసి మిషన్ భగీరథ పనులపై జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతుల పొలాల వద్ద పైపులైన్లు వేసిన తర్వాత తవ్విన మట్టిని అలాగే వదిలేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. మిషన్ భగీరథ పనులకు మరమ్మతుల పనులతో కలిపే అంచనాలు వేశారు కదా..మరి వాటిని ఎందుకు పూర్తి చేయడం లేదని ఏజెన్సీలను ప్రశ్నించారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వూరుకునేది లేదన్నారు. నాగర్‌కర్నూలు జిల్లాలో 1,629 కిలోమీటర్లకు 1,130 కిలోమీటర్ల మేర పైపులైను పూర్తి అయ్యాయని అధికారులు పేర్కొన్నారు. మిగతా పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారని మంత్రి ప్రశ్నించారు. అక్టోబరులో పూర్తి అవుతాయని అధికారులు సమాధానం ఇచ్చారు. చాలా దూరం పనులు పెండింగులో ఉన్నాయని, వెంటనే పూర్తి చేయాలని జూపల్లి ఆదేశించారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని వాటర్‌గ్రిడ్ పనులు జడ్చర్లలో 70 శాతం, మన్యంకొండలో 75 శాతం, మిగతా ప్రాంతాల్లో 80 శాతం పూర్తి అయ్యాయని జిల్లా ఇంజినీరింగు అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మిగతా పనులను కూడా అక్టోబరు నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో 600 కిలోమీటర్లకు పైగా పైపులైన్లు రెండు నెలల్లో వేయాలని, ఇది సాధ్యం అవుతుందా అని మంత్రి అధికారుల వద్ద అసహనం వ్యక్తం చేశారు. రైల్వే క్రాసింగు వద్ద పనులపై అధికారులు స్పందిస్తూ ఎల్లూరు సెగ్మెంటు పరిధిలో 22 క్రాసింగ్‌ల్లో 14 రైల్వే క్రాసింగుల వద్ద పనులు పూర్తి అయ్యాయని, ఏడుచోట్ల పనులు జరుగుతున్నాయని చెప్పారు. దేవరకద్ర రైల్వే క్రాసింగు వద్ద సమస్య ఉందని చెప్పడంతో మంత్రి జూపల్లి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వే మలుపుల్లో పనులను ఇంకెప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. జాతీయ రహదారుల్లో 32 చోట్ల మిషన్ భగీరథ పనులు పెండింగులో ఉన్నాయని, ఇవన్నీ ఎప్పుడు పూర్తి అవుతాయని విస్మయం వ్యక్తం చేశారు. పనుల్లో ప్రజల నుంచి, రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే మర్యాద ఉండదంటూ అధికారులను, ఏజెన్సీలను తీవ్రంగా హెచ్చరించారు. పైపులైన్లు వేసి మట్టి కప్పి వదిలేయకుండా పూర్తి స్థాయిలో పనులు చేయాల్సిందే అంటూ అధికారులను ఆదేశించారు. సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గ్రామాల్లో పైపులైన్లు వేసిన తర్వాత తవ్విన రోడ్లకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపడతామన్నారు. పొలాల వద్ద పైపులైన్లలో నాలుగు మీటర్ల లోతుగా పైపులు వేస్తున్నామని, రైతులు పంటలు వేసుకున్నా ఇబ్బందులు ఉండవన్నారు. పనులు మొత్తం పూర్తి చేసిన తర్వాతే గుత్తేదారులకు బిల్లులు అందజేస్తామని చెప్పారు. గ్రామాల్లో జనాభా ప్రాతిపదికన మంచినీటి ట్యాంకులు అవసరమైతే సంబంధిత ప్రజాప్రతినిధులతో మాట్లాడి కొత్త ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. డిసెంబరులో పనులన్నింటిని పూర్తి చేసి జనవరి 1వ తేదీ నుంచి ఇంటింటికి తాగునీటిని అందిస్తామని భరోసా ఇచ్చారు. పాలమూరు జిల్లాలో అనుకున్న సమయంలోపు 100 శాతం మిషన్ భగీరథ పనులను పూర్తి చేస్తామన్నారు.

కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీనివాస్‌గౌడ్, ఆల వెంకటేశ్వరరెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, గువ్వల బాల్‌రాజ్, అంజయ్యయాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూలు, గద్వాల జిల్లాల కలెక్టర్లు శ్రీధర్, రజత్‌కుమార్ సైనీలతోపాటు మిషన్ భగీరథ ఎస్ఈలు చెన్నారెడ్డి, జగన్మోహన్, ఇంజినీరింగ్ అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

**వంటిల్లు**

# ఉండ్రాళ్లు నైవేద్యం



బొజ్జ గణపయ్యకు కుడుములు, ఉండ్రాళ్లంటే మహా ప్రీతి. తొలి పూజ అందు కనే విఘ్నేశ్వరునికి ఉండ్రాళ్లు నైవేద్యంగా సమర్పించి పనులకు శ్రీకారం చుడితే ఇక ఏ ఆటంకమూ రాదని పురోహితులు చెబుతున్నారు. ఇంకేముంది? మీరు కూడా ఉండ్రాళ్లు తయారుచేసి బొజ్జగణపయ్య లొట్టలేసుకుని తినేలా చేయండి.

**ఉండ్రాళ్లకు కావలసిన పదార్థాలు:** బియ్యం పిండి - ఒక కప్పు, పాలు - ఒకకప్పు, నువ్వులు - అరకప్పు, పంచదార - ఒకకప్పు, కొబ్బరి తురుము - ఒక కప్పు, యాలకల పొడి - అర టేబుల్ స్పూన్, నీరు - రెండు కప్పులు, ఉప్పు - చిటికెడు.

**తయారీ విధానం:** ముందుగా ఒక వెడల్పాటి ప్యాన్‌ను స్టౌ మీద పెట్టి అందులో రెండు కప్పుల నీటిని వేడిచేసుకోవాలి. నీరు వేడైన తర్వాత మెత్తగా కొట్టి పెట్టుకున్న బియ్యం పిండి వేసి ఉండలు కట్టకుండా ఉడికించుకోవాలి. బియ్యం పిండిని ఉడికించుకునేటప్పుడు ఆవిరి బయటికి పోకుండా మూతపెట్టాలి. ఐదు నిమిషాలు ఉడికిన బియ్యం పిండిని స్టౌ మీద నుంచి కిందికి దించుకుని చిన్ని చిన్న ఉండలుగా చేసుకోవాలి.

ఇంతలోపు మరో ప్యాన్‌ను స్టౌ మీద పెట్టి పంచదారలో తగినన్ని నీళ్లు పోసి పాకం పట్టుకోవాలి. ఇందులో కొబ్బరి తురుము కూడా వేసి కొద్దిసేపు వేడిచేయాలి. తర్వాత బియ్యం పిండితో చేసిన చిన్ని ఉండలను పాకంలో వేసుకోవాలి. ఇందులో పాలు కూడా పోసి బియ్యం ఉండలకు పంచదార పాకం, పాలు పట్టేలా కొద్దిసేపు ఉడకనివ్వాలి. అలాగే నువ్వులను కొద్దిగా వేడిచేసి పొడిచేసుకోవాలి. ఈ పొడిని పాల ఉండల్లో వేసి రెండు నిమిషాలు ఉంచాలి. చిక్కగా సిరప్‌లా తయారవుతుంది. చివరిగా యాలకుల పొడిని చల్లుకుని దించుకోవాలి. అంతే వినాయకునికి భలే నచ్చే ఉండ్రాళ్లు రెడీ.

# కుడుములు తయారు చేయండిలా!



**కావాల్సిన పదార్థాలు:** రవ్వలా కొట్టిన బియ్యపు పిండి - రెండు కప్పులు, శనగపప్పు - అర కప్పు, నెయ్యి - ఒక స్పూన్, ఉప్పు, నీళ్లు - తగినంత.

**తయారుచేయు విధానం:** ముందుగా రాత్రిపూటే బియ్యం నానబెట్టుకొని తెల్లారాక మిక్సీలో రవ్వలా వేసుకోవాలి. అలాగే శెనగలను 15 నిమిషాలపాటు నానబెట్టుకోవాలి. తర్వాత స్టౌ మీద మందపాటి గిన్నె పెట్టి వేడయ్యాక, అందులో స్పూన్ నెయ్యి వేసి శనగపప్పును వేసి కొద్దిగా వేగనివ్వాలి. శనగపప్పు వేగాక వెంటనే నీళ్లు పోసి మరగనివ్వాలి. అందులో తగిన ఉప్పు వేసి, ఆ తర్వాత బియ్యపు పిండిని వేసి ఉండలు లేకుండా కలియబెట్టుకోవాలి. వెంటనే మూతపెట్టి 4-5 నిమిషాలు ఉక్కిరిపట్టాలి. నీరంతా పిండి పీల్చేసుకున్నాక స్టౌ మీద నుంచి దించేసుకోవాలి. ఆ పిండితో నచ్చిన సైజులో ఉండలు చేసుకోవాలి. వీటిని ఇడ్లీ ప్లేట్లలో పెట్టి 25 నిమిషాలు ఆవిరిపై ఉడకనివ్వాలి. అంతే కుడుములు రెడీ.

# స్వీట్ కార్న్ రైస్



మొక్కజొన్న గింజలు ఒక మంచి బలమైన ఆహార పదార్థము. దీని గింజలను పచ్చిగా గాని, కాల్చుకొని లేదా ఉడకబెట్టుకొని తింటారు. మొక్కజొన్న గింజలనుండి పేలాలు 'పాప్ కార్న్', 'కార్న్ ఫ్లేక్స్' తయారుచేస్తారు. లేత 'బేబీకార్న్' జొన్న కంకులు కూరగా వండుకుంటారు. మొక్కజొన్న పిండితో రొట్టెలు చేసుకుంటారు. కొంచెం వెరైటీగా వెజిటేబుల్స్ చేర్చి పాప్‌కార్న్ రైస్ రుచి చూడండి. పిల్లలకు, పెద్దలకు ఇష్టమైన స్వీట్ కార్న రైస్ టేస్టీ మరియు ఆరోగ్యం కూడా.

**కావలసిన పదార్థాలు:** మొక్కజొన్న గింజలు - 2 కప్పులు, క్యారెట్ - పావు కప్పు (చిన్న ముక్కలుగా కట్‌చేసుకోవాలి), పచ్చిబఠాణి- అర కప్పు, ఉల్లిపాయ- 1 (చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి), అల్లం వెల్లుల్లి పేస్ట్ - 2 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 4-6, నూనె - వేయించడానికి సరిపడా, జీలకర్ర - 1 టేబుల్ స్పూన్, పంచదార - 1 టేబుల్ స్పూన్, ఉప్పు - రుచికి తగినంత, భాస్మతి బియ్యం: 3 కప్పులు (ఉడికించిన అన్నం). జీడిపప్పు- 3 టేబుల్ స్పూన్లు, కిస్‌మిస్ - 2 టేబుల్ స్పూన్లు, కొబ్బరిపాలు - 3 కప్పులు.

**తయారుచేయు విధానం:** - బియ్యం కడిగి కొబ్బరి పాలలో అరగంట నానబెట్టిలి. తర్వాత కొబ్బరి పాలతో సహా బియ్యం వేసి అవసరమనుకుంటే కొద్దిగా నీళ్లు కలిపి మూతపెట్టి పది నిమిషాలు ఉడకనివ్వాలి. ఇప్పుడు మూతతీసి ఉప్పు వేసి కలిపి, అన్నం ఉడికేంతవరకు ఉంచి స్టౌ కట్టేయాలి.

- తర్వాత పాన్‌లో నూనె వేసి వేడయ్యాక అందులో జీలకర్ర వేసి చిటపటలాడాక, అందులో ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.
- తర్వాత అందులో పంచదార వేసి కరగనివ్వాలి. తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి రెండు నిమిషాల పాటు తక్కువ మంటలో వేయించుకోవాలి.
- తర్వాత పచ్చిమిర్చి, క్యారెట్, పచ్చిబఠాణీ, స్వీట్ కార్న్ (మొక్కజొన్న గింజలు) ఒక దాని తర్వాత ఒకటి వేసి బాగా వేయించి కొద్దిసేపు మూతపెట్టి, ఆవిరి మీద ఉడికించుకోవాలి.
- తర్వాత మూత తీసి వెజిటేబుల్స్ ఉడికాయో లేదా చూసుకొని తర్వాత ఉడికించిన అన్నం అందులో కలుపుకొని బాగా మిక్స్ చేయాలి.
- చివరగా వేయించుకొన్న జీడిపప్పు, కిస్‌మిస్‌ను గార్నిష్ చేసి వేడివేడిగా సర్వ్ చేయాలి.




# సుఖవంతమైన నిద్రతో ఆరోగ్యం






నిద్ర సుఖమెరగదు. ఎక్కడ పడుకుంటే ఏం అనుకునే వాళ్ళ సంఖ్యం ఎక్కువే కానీ ఎలా పడితే అలా పడుకుంటే ఉన్న నిద్ర కాస్త ఎగిరిపోతుంది. పరిసరాలను మైమరచి కునుకు తీయాలంటే మెత్తని పరుపు ఉండాల్సిందే. ఆదమరచి నిదురపోవడంలో ఉండే ఆనందం అంతా ఇంతా కాదు. పానుపు మెత్తగా ఉండే సౌకర్యంగా ఉంటే ఇక మీ ఇంట్లో టీవీ చుట్టూ ఎవరూ చేరరు. అంతా మంచంమీదే కబుర్లు చెప్పుకుంటారు.

అంత మహిమ గల పరుపులు ఏమున్నాయనేగా మీ సందేహం! దూది పరుపులు, పీచు పరుపుల స్థానానే ఇప్పుడు మార్కెట్‌లో టెక్నాలజీ పరుపులు సిద్ధమై వూరిస్తున్నాయి. పడుకోగానే మెత్తగా కూరుకుపోయే మెమొరీ ఫోమ్ పరుపులొచ్చాయి. మేఘాలలో తేలిపోతున్న అనుభూతినిచ్చే లాటెక్స్ పరుపులున్నాయి. ఎలా కావాలంటే అలా మనల్ని ఒదిగిపోయేలా చేసే ఎలక్ట్రిక్ పరుపులొచ్చాయి. నిజంగానే గాలిలో తేలేలా చేసే గాలి పరుపులూ ఉన్నాయి.

**మీరు మెచ్చేట్లు..**

మీకు ఎలాకావాలంటే అలా ఒదిగిపోయే పరుపు కావాలంటే మెమొరీ ఫోమ్‌ని ఎంచుకోవాల్సింది. మీ బరువు ఆకారాన్ని బట్టి పరుపు దానంతట అదే అడ్జెస్ట్ అవుతుంది.అంతేకాకుండా ఇది ఉష్ణోగ్రతకు అనుగుణంగా మార్పులు చెందుతుంది. ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద సాఫ్ట్‌గాను తక్కువ ఉష్ణోగ్రత వద్ద గట్టిగాను మారుతూ ఉంటుంది. అంటే మీ బాడీ టెంపరేచర్, మీ శరీరాకృతి, బరువులను బట్టి మీకు సౌకర్యంగా తన రూపును మార్చుకుంటుంది. ఇది నిజంగా ఒక అద్భుత సృష్టి అనే చెప్పాలి. దీనివల్ల చాలా లాభాలు కూడా ఉన్నాయి.ఈ ఫోమ్ బెడ్ మీద ఎంత మంది పడుకున్నా అందరికీ కమ్‌ఫర్ట్‌గా ఉంటుంది. సాధారణంగా భార్యాభర్తలు పడుకున్నపుడు ఇద్దరి బరువూ ఒకేలా ఉండదు కనుక ఇద్దరిలో ఎవరో ఒకరు కదులుతూనే ఉంటారు. ఇది మరొకరికి విసుగ్గా ఉంటుంది. ఈ మెమొరీ బెడ్ పై పడుకుంటే ఈ సమస్యలే ఉండవు. ఎందుకంటే ఎవరి బరువుకు తగ్గట్టు వారి ఆకృతి ఏర్పడిపోతుంది కనుక. చాలా మంది నిద్దర్లో మెడ పట్టేసింది, నడుం పట్టేసిందని అంటుం టారు. కాని ఈ ఫోమ్ మీ మెడ, నడుంనొప్పులను ఇట్టే తీసేస్తుంది.వెన్నుముకకు మంచిది. మొత్తానికి ఇది మీ తలనుండి కాళ్ళ వరుకు ఎంతో సపోర్టింగ్‌గా ఉం టుంది. ఇన్ని సౌకర్యాలు ఉన్న ఈ బెడ్ చాలా ఖరీదేమో అనుకోకండి. సామాన్యులకు కూడా దీని ధర అందుబాటులోనే ఉంది.

**మీ వెంటే**

మూవింగ్ బెడ్‌పైపై పడుకుంటే బంతిలా ఎగురుతారు.దీనిలో స్ప్రింగ్‌లు ఉండవు కాని బౌన్స్ అవుతారు. దీనిలో ఎక్కువ పొరలు ఉండడం వలనే ఇది ఇంత మెత్తగా ఉండడానికి కారణం.గదిలోని ఉష్ణోగ్రతను బట్టి దాని తత్వాన్ని మార్చుకుంటుంది.ఇది చాలా తేలికగా ఉండడం వలన ఎక్కడికైనా తీసుకువేళ్ళే అవకాశం ఉంటుంది. నిద్రలేమితో బాధపడుతున్న వారికిది సరైన మందు. డాక్టర్లు కూడా వీటినే వాడమని చెబుతున్నారు. ఏఏమైనా సర్జరీలు చేయించుకున్న వాళ్ళకి చేయించుకునే వాళ్ళకి ఇది చాలా సౌకర్యంగా ఉంటుంది. శరీరంలోని అన్ని భాగాలకు రక్త ప్రసరణ బాగా జరిగేవిధంగా చేస్తుంది. నిద్రలో ఉన్నపుడు శ్వాస తీసుకోవడంలో ఏమైనా సమస్యలున్నా ఈ అడ్జస్టబుల్ బెడ్ వలన ఉపశమనం కలుగుతుంది.

**ఎయిర్ బెడ్**

ఒకసారి ఈ బెడ్‌పై పడుకుంటే మరే బెడ్‌పై పడుకోడానిక ఇష్టపడరు. ఈ బెడ్ మొత్తం ఖరీదైన యాంటీ మైక్రో బయల్ కాటన్‌తో కప్ప బడి ఉంటుంది. దీని అడుగు భాగంలో గ్రిప్‌టైట్ నాన్ స్లిప్ అమర్చి ఉంటుంది. బెడ్‌ని శుభ్రం చేసుకునేటప్పుడు ఈ కవర్‌ను తీసేయొచ్చు. ఇది గాలితో నిండి ఉండేది కనుక గదిలో ఎక్కడ కావాలంటే అక్కడ సులువుగా దీనిని పెట్టుకోవచ్చు. ఈ బెడ్ పై మీరు ఎలా పడుకోవలనుకుంటే అలా మీకు అనుగుణంగా ఉంటుంది. మెడ, నడుము నొప్పులకు ఇక టాటా చెప్పేయొచ్చు.

**సొంతింటి మసాజ్**

దీని పేరు కంట్రోల్ బెడ్. ఇది మీ తల నుండి కాలి వరుకు మీకు ఎన్ని వందల రకాల మలుపులు తిప్పాలనుకుంటే అన్ని రకాల ఆకారాలలో పెట్టుకోవచ్చు. ఇదంతా ఒక చిన్న కంట్రోల్‌తో సాధ్యం. మీబెడ్‌కి ఒక సందేశం ఇచ్చిశరీరానికి మసాజ్ చేయిం చుకోవచ్చు. వైర్‌లెస్ చేతి రిమోట్ ద్వారా ఈ సందేశాలన్నీ ఇవ్వొచ్చు. ఈ ఎలక్ట్రికల్ సామాగ్రి అంతా బెడ్ అడుగు భాగంలో అమర్చబడి ఉంటుంది.

# వేడి చల్లార్చే నిమ్మ

ఎండలు మండి పోతున్నాయి. దాహం ఏం చేసినా తీరడంలేదు. ఎన్ని నీళ్లు తాగినా తనివి తీరడం లేదు. ఒక గ్లాసు నిమ్మకాయ పిండిన నీళ్ల తాగి చూడండి. వెంటనే దాహం తీరిన తృప్తి కలుగుతుంది. ఎండకాలం విరివిగా వాడాల్సిన పండు నిమ్మ. ఎందుకంటే నిమ్మలో ఉండే సి విటమిన్ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. ఎండాకాలం ఎండ వేడికి ఒంట్లో వేడి పెరిగినట్టు అనిపిస్తుంది ఇలా ఒంట్లో వేడి తగ్గించడానికి కూడా నిమ్మరసం ఉపయోగపడుతుంది. అంతేకాదు వడదెబ్బ తగిలిన వారికి నిమ్మకాయ నీళ్లు మంచి ఔషధం కూడా. నిమ్మకాయను కేవలం నిమ్మరసంగా మాత్రమే కాదు ఇతర ఆహార పదార్థాలతో కలిపి భోజనంలో కూడా తీసుకోవచ్చు. ఇలాంటి నిమ్మకాయతో ఉండే మరిన్ని ఉపయోగాలు నిమ్మకాయ రసంలో తేనెవేసి పుచ్చుకుంటే అజీర్ణం, పైత్యం తగ్గుతాయి. నోటిపూతకి నిమ్మకాయ అద్భుత ఔషధంగా పనిచేస్తుంది. రక్తంలో కొవ్వు పేరుకున్న వారు తేనె, నిమ్మరసంతో కలిపి ప్రతి రోజు తీసుకుంటే మంచిది. నిమ్మరసంలోని సిట్రిక్ యాసిడ్ కడుపులోని క్రిములను నాశనం చేస్తుంది. జ్వరంగా ఉన్నపుడు పళ్లరసాలతో పాటు ఇస్తే త్వరగా కోలుకుంటారు. వేవిళ్లతో బాధ పడుతున్న వారికి నిమ్మరసం, అల్లం రసం, తేనెతో కలిపి ఇస్తే త్వరగా వాంతులు తగ్గుతాయి. చిన్న పిల్లల్లో వచ్చే టాన్సిలైటిస్ సమస్యకు చెమ్చాడు నిమ్మరసాన్ని, సైంధవలవణం చిటికెడు వేసి తాగిస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.

# నడుము కొలత పెరిగితే..

బరువు పెరగకపోయినా లావుగా కన్పిస్తుంటారు. దీనికి కారణం నడుము చుట్టుకొలత ఎక్కువగా ఉండడమే. పొట్ట పెరగడం, నడుము కింది భాగంలో కొవ్వు పేరుకుపోవడం వల్ల ఇలా జరుగుతుంది. నడుము సైజు, దాని కింది భాగం కన్నా తక్కువగా ఉండాలి. అది పెరుగుతున్నదంటే తొందరలో అనేక రకాల సమస్యలు పొంచి ఉన్నాయనే అనుకోవాలి. అధిక రక్తపోటు, మధుమేహం ముప్పు తప్పదని అప్రమత్తం కావాలి. కొందరు చూడడానికి సన్నగానే ఉంటారు. కాని పొట్ట దగ్గర మాత్రం కొవ్వు పదార్థాలు నిలిచిపోతాయి. చర్మం కింది అడిపోస్ కణజాలంలో కాకుండా పొట్ట లోపలి భాగంలో కొవ్వులు (విసరల్ ఫ్యాట్స్) పేరుకోవడం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుంది.

తద్వారా రక్తనాళాల సమస్యలు, గుండెజబ్బులకు లోనవుతారు. మెటబాలిక్ సిండ్రోమ్ సమస్య తలెత్తుతుంది. ఎప్పటికప్పుడు బిఎంఐ పరీక్ష చేయించుకోవడమే ఇందుకు ఉత్తమ మార్గం.

# సుఖమయ జీవనం

ప్రతిరోజూ కొత్తదనంగా గడపాలని, సంతోషంగా జీవించాలని కోరుకోని వారుండరు. కానీ చిన్న చిన్న ఒడిదుడుకులు రాగానే జీవితమంటే విరక్తి తెచ్చుకునే వాళ్లూ ఉన్నారు. నాకెందుకిన్ని కష్టాలు అనుకుంటూ నిరుత్సాహంగా గడుపుతుంటారు. ప్రతి క్షణం ఆనందంగా గడపడమనేది మన దృఢ సంకల్పంపైనే ఆధారపడి ఉంటుంది. ఆచరణలో పెడితే ఆనందంగా జీవించడమనేది చాలా సులభం. అది ఎలానో తెలుసుకుందామా?

శారీరకంగా, మానసికంగా తీసుకునే జాగ్రత్తలు ఆనందాన్ని తప్పక ఇస్తాయి. సమస్యల గురించి ఆలోచిద్దామన్నా మనం ఆచరించే పద్ధతులు మనల్ని ఆనందం వైపే నడిపిస్తాయి. దైనందిన జీవితంలో కొన్ని రకాల నిర్ణయాలు పాటించడానికి కాస్తంత కష్టతరంగా ఉన్నా సాధన చేస్తే తప్పకుండా ఫలితం లభిస్తుంది.

**అభిరుచిని అభివృద్ధి పరుచుకుంటూ...**

ప్రతి ఒక్కరూ ఏదో ఒక విషయంలో పూర్తి ఆనందాన్ని పొందుతారు. కానీ దాన్ని అప్పుడప్పుడు మాత్రమే ఆచరణలో పెడు తుంటారు. ఉదాహరణకు పాడటం, డ్యాన్స్ చేయడం అంటే ఇష్టమనుకోండి. వాటిని ఎప్పుడైనా ప్రాక్టీస్ చేయడం కాకుండా ప్రతి రోజూ వాటికోసం ఒక ప్రత్యేకమైన సమ యా న్ని కేటాయించాలి. వాటిని రోజువారీ కార్యక్రమాల్లో భాగంగా చేసుకుంటే ఎంతో ఉత్సాహం మీ సొంతమవుతుంది.

**తర్జనబర్జనలు లేకుండా....**

పని మొదలు పెడదామనుకున్న సమయానికి అనేక రకాల ఆలోచనలు ఊకుమ్మడిగా దాడిచేస్తుంటాయి. ఆ పని చేద్దా మా వద్దా అంటూనే సమయాన్నంతా వృథా చేసుకుంటారు. ఒక నిర్ణయానికి వచ్చే సరికి ఆ పని చేయడానికి సరిపడినంత సమయం ఉండదు. అలా తర్జన బర్జనలు పడుతూ ఆలోచిం చడాన్ని సమస్యగా స్వీకరిస్తారు చాలామంది. ఏం జరిగినా మన మంచికే జరుగుతుందన్న విషయాన్ని ఆచరణలో పెట్టగలిగితే ఎలాంటి పరిస్థితుల్లోనూ మితిమీరి టెన్షన్ పడ రు. మనం చేసే పనివల్ల ఫలితం మంచి,చెడు అయినా వాటి నుంచి అనుభవం జ్ఞానం పొందొచ్చు. ఫలితం సక్రమంగా లేకపోతే జీవితంలో వేసే మరోఅడుగులో కాస్తంత ఎక్కువ జాగ్రత్త పాటిస్తాం. కాబట్టి ప్రతి క్షణాన్ని ఓ అనుభంగా తీసుకో గలగాలి. అప్పుడు ఏవీ సమస్యలుగా కనబడవు.

**వర్తమానంలో జాగ్రత్తగా...**

క్షణం క్రితం జరిగిన ఏ విషయం మనకు జ్ఞాపకాలను మి గుల్చుతుందే గాని తిరిగి కోల్పోయిన సమయాన్ని ఇవ్వదు. గ తాన్ని నెమరు వేసుకునే అలవాటు తక్కువగా ఉండాలి. రోజు లో ఎంత సమయాన్ని గడిచిపోయిన విషయాలకోసం వెచ్చి స్తున్నామో పరిశీలించండి. అందులో ఉపయోగపడేవి చాలా తక్కువగానే ఉంటాయి. చేస్తున్న పనిని వదిలిపెట్టి గతంలోకి వెళ్లిపోతే రేపు అనేది శూన్య మవుతుంది. వర్తమానాన్ని ఎంత జాగ్రత్తగా ఉపయోగించుకుంటామో అంత మంచి భవిష్యత్తు మనచేతుల్లో ఉన్నట్టు. మంచినీళ్లు తాగుతున్నా, భోజనం చేస్తున్నా శ్రద్ధగా, ఇష్టంగా చేయాలి.

**టేక్ ఇట్ ఈజీ పాలసీ..**

కొంతమంది కొన్ని విషయాలను వినడానికి ఇష్టపడరు. అలాగే చుట్టూ ఉన్న పరిస్థితులన్నీ కూడా తమకు అనుకూలం గా ఉంటేనే ఇమ డటానికి ఇష్టపడుతుంటారు. కానీ ఎలాంటి పరిస్థితులనైనా సరే టేక్ ఇట్ ఈజీగా తీసుకోగలగాలి.

దీన్ని అలవాటు చేసుకుంటే దృఢమైన చిత్తం వాళ్ల సొంతమవుతుం ది. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు ఎక్కువగా స్పందించ కుండా ఉంటారు. ఆలోచించడానికి బదులు పనిచేయడానికి సుముఖత చూపే అలవాటు వస్తుంది. టేక్ ఇట్ ఈజీ పాలసీ అంటే ఎందుకు జరిగింది అనేదానికంటే ఏం చేయాలి అనేదా నికి ప్రాధాన్యతనివ్వడం.

# కంటి కింద నల్లవలయాల నివారణకు...

ప్రస్తుత కాలంలో చాలా మంది కళ్లజోడును ధరిస్తున్నారు. కళ్ళ జోళ్ళు దీర్ఘకాలం పాటు వేసుకోవడం వల్ల ముక్కుమీద నల్లని చారలు శాశ్వత మచ్చలుగా అభివృద్ధికి దారితీస్తుంది. కళ్లజోడును ధరించడం దీర్ఘకాలం పాటు పాటిస్తున్నట్లైతేఅది ఒక అలవాటుగా మరుతుంది. కళ్ల జోడు ధరించడం వల్ల ఏర్పడే ముక్కుమీద నల్లని మచ్చలను తొలగించడానికి అవకాశం ఉంది. అందుకు కొన్ని హోం రెమడీస్ మరియు బేసిక్ టిప్స్ ఉన్నాయి. ఇవి ముక్కు మీద మచ్చలను తొలగించడం మాత్రమే కాదు తిరిగా అటువంటి మచ్చలు ఏర్పడకుండా నివారిస్తాయి. క్రింద ఇవ్వబడ్డ కొన్ని హోం రెమడీస్ కంటి అద్దాలు పెట్టుకోవడం వల్ల ముక్కుమీద ఏర్పడ్డ నల్ల మచ్చలను తొలగించుకోవచ్చు.

**హీలింగ్ ప్రోత్సహించండి**

మీరు కంటి అద్దాలు నిరంతరం పెట్టుకొంటున్నట్లైతే.. ముక్కమీద నల్లమచ్చలు రాకుండా ఉండాలంటే రోజులో అప్పడప్పుడు కళ్ల అద్దాలు పెట్టుకోకుండా కళ్లకు విశ్రాంతి కలిగించండి. దాంతో నల్ల మచ్చలు ఏర్పడవు ఆ ప్రదేశంలో బ్యాక్టీరియా మరే ఇతర ఇన్ఫెక్షన్లు కలగకుండా మిమ్మల్ని కాపాడుతుంది. మీ చర్మాన్ని ముఖ్యంగా ముక్కు మీద రోజుకు రెండు సార్లు శుభ్రం చేసుకోవడం వల్ల నల్లమచ్చలను నివారించవచ్చు.

**మాయిశ్చరైజింగ్**

మచ్చలు కల్యూజ్డ్ కణజాలం వల్ల ఏర్పడుతాయి. కాబట్టి వీటికి రెగ్యులర్ మాయిశ్చ రైజర్ అప్లై చేయడం వల్ల ఆ ప్రదేశం తేమగా మారి చర్మానికి రక్షణకల్పిస్తుం ది. ఇది చివరికి మచ్చలు తొలగింపునకు దారి ంతీస్తుంది. ఇది క్రమం తప్పకుండా రోజుకు రెండు సార్లు ముక్కుమీద మాయిశ్చరైజర్ రాయడం వల్ల నల్ల మచ్చలు, చారలు పూర్తిగా నయం అవుతాయి.

**నేచురల్ బ్లీచింగ్**

మచ్చలు ఏర్పడ్డ ప్రాతంలో బ్లీచింగ్ చేయించుకోవడం వల్ల సాధారణ చర్మంతో పోల్చితే ఆ ప్రాంతంలో మరింత కాంతివంతంగా కనిపిస్తుంది. రసాయ నాలతో బ్లీచింగ్ చేయించుకోవడం కంటే సహజంగా టమోటో లేదా బంగాళదుంపల స్లైస్ తో ముక్కు మీద రుద్దడం వల్ల మచ్చలను మాయం చేసుకోవచ్చు. వీటిని ఉపయోగించే టప్పుడు తప్పనిసరిగా తాజాగా ఉన్నవి ఎంపిక చేసుకోవాలి.

# చిత్రభాను

# నాకు నేనే పెద్ద అభిమానిని

43 ఏళ్ల సుదీర్ఘ సినీ కెరీర్... పౌరాణికం, జానపదం, చారిత్రకం వంటి భిన్న నేపథ్యాలు.. 101 సినిమాలు... ఎన్నో అజరామరమైన పాత్రలు ... వెరసి తన సినీ ప్రయాణం అదుతేంగా సాగిందని అంటున్నారు బాలకృష్ణ మూసధోరణిలో అడుగులు వేయడం తనకు నచ్చదని, ప్రతిసారీ వైవిధ్యతతో ఆలోచిస్తానని అంటున్నారాయన. బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం పైసా వసూల్. పూరి జగన్నాథ్ దర్శకత్వం వహిస్తున్నారు. భవ్య క్రియేషన్స్ పతాకంపై ఆనంద్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

**నలభై మూడేళ్ల సినీ ప్రయాణాన్ని విశ్లేషించుకుంటే ఏమనిపిస్తుంది?**

బ్రహ్మాండంగా సాగింది. మొదట్లో నేను సినిమాల్లోకి రావడానికి నాన్న ఇష్టపడలేదు. లేదంటే ఇప్పటికీ 250 సినిమాలు పూర్తయ్యేవి. నేను నటిస్తుండగా నవ్వు సినిమాల్లోకి వస్తానంటే ఎలా ఒప్పుకుంటా అని వారించారు. చదువు పూర్తిచేసుకోమని అనేవారు. చదువుపై నాకు పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. ఆయన సినిమాలు చూస్తూ పెరగడంతో నటుడినవ్వాలని నిర?యించుకున్నాను.

**తొలినాళ్లలో నాన్నతో కలిసి చాలా సినిమాలు చేశారు. సెట్స్‌లో మీ మధ్య అనుబంధం ఎలా ఉండేది?**

ఇంట్లో తండ్రిగా మమ్మల్ని గారాబంగా చూసుకున్నా సెట్స్‌లో అడుగుపెడితే మాత్రం మా ఇద్దరి మధ్య నటుడు, దర్శకుడి అనుబంధం ఉండేది. నన్ను ప్రత్యేకంగా గౌరవించడం, దెబ్బలు తగిలినా షూటింగ్‌లకు ప్యాకప్‌లు చెప్పడాలు ఉండేవి కావు. అనురాగ దేవత సమయంలో నా కాలుకు పెద్ద గాయమైంది. ఆయన వచ్చి నన్ను చూసి వెంటనే వాడితో షూటింగ్ చేయాలి డిశ్చార్జ్ చేయండి అని డాక్టర్లతో చెప్పారు.

**గత చిత్రాలతో పోలిస్తే పైసా వసూల్‌లో చాలా హుషారుగా కనిపిస్తున్నారు? కారణమేమిటి?**

పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్ చిత్రమిది. తేడాసింగ్‌గా నా పాత్ర వైవిధ్యంగా ఉంటుంది. నా వయసుకు తగినట్లుగా ఈ పాత్ర ఉంటుంది. ట్రైలర్‌లో చూపించినట్లుగా కేవలం ఎంటర్‌టైన్‌మెంట్ మాత్రమే కాకుండా అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. మంచి కథ, పాత్రలు అన్ని చక్కగా కుదిరాయి. ఉప్పు, కారం, తీపి, వగరు చేదు ఇలా షడ్రుచులను మేళవించి విందు భోజనంగా పూరి జగన్నాథ్ ఈ సినిమాను తీర్చిదిద్దారు. ప్రస్తుతం ప్రేక్షకుల అభిరుచులు రోజురోజుకు మారుతున్నాయి. వేగం పెరిగిపోయింది. వాటిని అందుకోవాలంటే ప్రతి సినిమాలో వైవిధ్యత కనబరచాల్సిందే. ప్రేక్షకులు చూస్తారో లేదో అనే ఆలోచనను పక్కనపెట్టి ప్రతి సినిమా కొత్తగా చేయాలని ప్రయత్నిస్తాను.

**తేడా సింగ్‌గా మీ పాత్ర ఎలా ఉండనుంది?**

దొంగ వస్తువులను రవాణా చేసే వ్యక్తిగా కనిపిస్తాను. అతడి జీవితంలో ఎదురయ్యే సవాళ్లు, ఓ అమ్మాయితో ప్రేమాయణం ఆసక్తిని పంచుతాయి. పరిణితితో కూడిన ప్రేమకథతో పాటు వాణిజ్య హంగులన్నీ ఉన్న చిత్రమిది.

**తెరపై మీ పాత్రలు ఎక్కువగా ఆవేశపూరితంగా సాగుతాయి. నిజజీవితంలో ఎలా ఉంటారు?**

సినిమాలు తప్ప నాకు మరో ప్రపంచం తెలియదు.ఇరవై నాలుగు గంటలు వృత్తి గురించే ఆలోచిస్తాను. నటనతో ప్రేక్షకుల్ని అలరించే అవకాశం అందరికి రాదు. ఆ అదృష్టం నాకు దొరికింది. ఇంతకు మించిన త ృప్తి మరొకటి ఉండదు. మిగతా వారితో పోలిస్తే నా లైఫ్‌ట్కస్టైల్ భిన్నంగా ఉంటుంది. ఉదయం మూడున్నరకే నిద్రలేస్తాను. రోజుకు ఇరవై నుంచి పద్దెనిమిది గంటల పాటు పనిచేస్తాను. కేవలం నాలుగు గంటల పాటే నిద్రపోతాను. అనవసరంగా కోపతాపాలు పెంచుకోవడం, కష్టాలు కొని తెచ్చుకోవడం వల్ల ఉపయోగం ఉండదని నమ్ముతాను.

**పూరి జగన్నాథ్‌తో నా కెమిస్ట్రీ బాగా కుదిరిందని ప్రచార కారక్రమాల్లో చెప్పారు. ఆయనతో పనిచేయడం ఎలా ఉంది?**

ఈ సినిమాలో మా ఇద్దరి అభిప్రాయాలు చాలా వరకు కుదిరాయి. పూరి జగన్నాథ్‌తో మరో సినిమా తప్పకుండా చేస్తాను. ప్రతి చిత్రానికి నాకు కొన్ని క్యాలిక్యులేషన్స్ ఉంటాయి. వాటిని ద ృష్టిలో పెట్టుకొనే సినిమాలు చేస్తాను. ఈ సినిమా విషయంలో నా ఊహలన్ని వందశాతం నిజమయ్యాయి. పూరి జగన్నాథ్ తన అనుభవన్నాంతా ఉపయోగించి సినిమాను అదుతేంగా తెరకెక్కించారు. ఈ సినిమాకు పూరి జగన్నాథ్ పేరును నేనే సూచించాను. నిర్మాత నా ఆలోచన బాగుందని అంగీకరించారు కానీ చిత్ర పరిశ్రమలో చాలా మంది ఆయన గురించి వ్యతిరేకంగా చెప్పారు. అలాంటివి నేను పట్టించుకోను. సినీ పరిశ్రమలో నాకున్న సన్నిహితులు తక్కువే. సాయికొర్రపాటితో పాటు కొద్దిమందితో మాత్రమే సన్నిహితంగా ఉంటాను. అందుకే ఏవీ పట్టించుకోకుండా పూరి జగన్నాథ్‌ను నమ్మి సినిమా చేశాను.

**ఈ సినిమాను 78 రోజుల్లోనే పూర్తిచేశామని ఆడియో వేడుకలో చెప్పారు. తక్కువ రోజుల్లో చేయాలని నిర?యించుకోవడానికి కారణమేమిటి?**

గౌతమిపుత్రశాతకర్ణి సినిమాను 79 రోజుల్లో పూర్తిచేస్తే ఈ సినిమాను 78 రోజుల్లో చిత్రీకరించాం. కె.ఎస్.రవికుమార్‌తో చేస్తున్న సినిమాకు మరో రోజు తగ్గిస్తాం. అలా ఒక్కో సినిమాకు ఒక్కో రోజు తగ్గిస్తూ పోవాలనుకుంటున్నాను. ఒకప్పుడు తక్కువ రోజుల్లోనే సినిమాలు చేసేవారు. రాత్రింబవళ్లు కష్టపడేవారు. ఇప్పుడు తక్కువ రోజులంటే భయపడిపోతున్నారు. సినీ పరిశ్రమపై ఎంతో మంది ఆధారపడివున్నారు. చాలా మందికి సినీ రంగం ఉపాధికల్పిస్తున్నది. వేగంగా సినిమాలు చేస్తే మరింత మందికి జీవనోపాధి కల్పిస్తున్నట్లవుతుందనిపించింది. ప్రతి సినిమాను తొందరగా చేయాలని నిర్ణయించుకున్నాను. సుదీరె సినీ ప్రయాణంలో జానపదం, చారిత్రకం, ఫాంటసీ ఇలా భిన్న నేపథ్యాలతో సినిమాలు చేశాను. మూసధోరణిలో సినిమాలు చేయడం నాకు నచ్చదు. నా నేచర్ అది కాదు. ప్రతిసారి కొత్త కథలు, ఆర్టిస్టులతో పనిచేయాలనుకుంటాను. చేయగల సత్తా, క్రమశిక్షణ నాన్న నుంచి వచ్చాయి. అందుకే ప్రతి సినిమాను వేగంగా పూర్తిచేస్తాను.

**ఓ యాక్షన్ సన్నివేశంలో డూప్ లేకుండా నటించారని తెలిసింది?**

డూప్ లేకుండా ఆ సన్నివేశాన్ని నేను చేస్తానని ఎవరూ ఊహించలేదు. ఆ సన్నివేశంలో కారులో నా పక్కనే కూర్చున్న శ్రియకు కూడా తెలియదు. నా మీద నమ్మకం ఉందా అని ఆమెను అడిగాను. అవునని సమాధానం చెప్పింది. ఏం చేయబోతున్నావని ఆమె అడగడం పూర్తికాకుండానే కారును రెండు పల్టీలు కొట్టించాను. దాంతో శ్రియ భయపడిపోయింది. లెజెండ్‌లో గుర్రంపై వచ్చి అద్దం పగలకొట్టే సన్నివేశాన్ని డూప్ లేకుండా చేశాను.పాత్రను ఎంజాయ్ చేస్తూ అందులోకి పరకాయ ప్రవేశం చేస్తే రిస్క్ అనే ఆలోచన రాదు.

**సినిమాలో ఏక్ పెగ్‌లా.. అంటూ గీతాన్ని ఆలపించారు? పాట పాడాలనే ఆలోచన మీదేనా?**


ఏ హీరో కూడా తన గొప్పతనాన్ని కీర్తించుకుంటూ స్వంతంగా పాటలు పాడుకోలేదు. తొలిసారి నేనే ఆ పనిచేశా. నాకు నేనే పెద్ద అభిమానిని. నాన్నే నాకు గురువు, దైవం.ఆయన తర్వాత నచ్చే మనిషి ఎవరంటే నాకు నేనే అని సమాధానం చెబుతాను. ఏది చేసినా అంకితభావం, క్రమశిక్షణతో పూర్తిచేస్తాను. నేను సంపాదించుకున్న జ్ఞానం పదిమందికి ఉపయోగపడాలని కోరుకుంటాను. సినిమా షూటింగ్‌లు లేకపోతే సాహిత్యం చదువుకుంటూ కూర్చుంటాను.సినిమాల ద్వారా తెలుగు భాషను పెంపొదించే ప్రయత్నం చేయడం ఆనందంగా ఉంది.

**నాన్న నటించిన కొంటెనవ్వు చెప్పింది... అనే పాటను రీమిక్స్ చేసినట్లున్నారు?**

గతంలో నిప్పులాంటి మనిషి సినిమాలో నాన్నగారి పాటను ఉపయోగించాం. ఆ తర్వాత ఆయన పాటను మళ్లీ ఈ సినిమాలోనే ఉపయోగించాను. డ్యాన్సుల్లో నాన్నగారిని అనుకరించడం థ్రిల్లింగ్‌గా అనిపించింది.

**మీ మనవడు దేవాన్ష్ మీరు నటించిన సినిమాల్ని చూస్తున్నాడా?**

వాడు నాకు పెద్ద ఫ్యాన్. నా పేరు తెలియదు. గోలతాత, శాతకరి? అంటూ పిలుస్తుంటాడు. నా సినిమాలు చూస్తుంటాడు, పాటలు విని నవ్వుతుంటాడు.



**కె. యస్. రవికుమార్ దర్శకత్వంలో చేయబోతున్న సినిమా సందేశాత్మక కథాంశంతో చేస్తున్నారని తెలిసింది?**

కుటుంబ బంధాలకు ప్రాధాన్యమున్న చిత్రమిది. తొలి షెడ్యూల్ పూర్తయింది. కుంభకోణంలో రెండో షెడ్యూల్ త్వరలో ప్రారంభం కానుంది. సినిమా నాన్న నటించిన గుడిగంటలు తరహాలో ఉంటుంది.

**ఎన్టీఆర్ జీవిత కథతో మీరు ఓ సినిమా చేస్తున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి?**

తప్పకుండా నాన్న జీవిత కథతో సినిమా చేస్తాను. కథా చర్చలు జరుగుతున్నాయి. మరో రెండు మూడు రోజుల్లో దర్శకుడితో పాటు సినిమాకు సంబంధించిన పూర్తి వివరాల్ని వెల్లడిస్తాను.

**రాజకీయ కథాంశాలతో సినిమాలు చేసే ఆలోచన ఉందా?**

రాజకీయ కథాంశాలతో సినిమా అస్సలు చేయను. ఇతర కథల కంటే అవే నన్ను ఎక్కువగా వెతుక్కుంటూ వస్తున్నాయి.

---

# అప్పుడు.. ఇప్పుడు...!



మహేష్‌బాబుతో వివాహం అనంతరం సినిమాలకు ఫుల్‌స్టాప్ పెట్టారు నమ్రత. అయితే సోషల్



మీడియాలో మాత్రం చాలా చురుకుగా ఉంటున్నారామె. తరచూ ఏదో ఒక పోస్ట్ చేస్తూ

మహేష్‌బాబు అభిమానులకు అందుబాటులో వుంటున్న నమ్రత తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో యువకుడిగా వున్న కృష్ణ ఫోటోతో పాటు, స్పైడర్ చిత్ర షూటింగ్‌లో విరామ సమయంలో మహేష్‌బాబు దిగిన ఫోటోలకు ఆసక్తికరమైన ఓ క్యాప్షన్‌ను జతచేసి పోస్ట్ చేశారు. అప్పుడు...ఇప్పుడూ...మా లెంజండరీ మామగారు, ఆయన అందమైన కుమారుడు అంటూ అసక్తికర వ్యాఖ్యల్ని పోస్ట్ చేసి తన భర్త మహేష్‌ని అందగాడు అంటూ నమ్రత మురిసిపోవడం ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆసక్తిని కలిగిస్తున్నది. మహేష్‌బాబు ప్రస్తుతం ఎ.ఆర్.మురుగదాస్ రూపొందిస్తున్న స్పైడర్ చిత్రంలో నటిస్తున్నారు. రకుల్‌ప్రీత్‌సింగ్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమా పాట మినహా చిత్రీకరణ పూర్తయింది. బ్యాలెన్స్‌గా వున్న పాటని ప్రస్తుతం రొమేనియాలో చిత్రీకరిస్తున్నారు.

సెప్టెంబర్ 27న చిత్రాన్ని విడుదల చేయాలని సన్నాహాలు చేస్తున్నారు.

# మళ్లీ ప్రేమిస్తే...



భరత్, రుహాని శర్మ, అంగనా రాయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం మళ్ళీ ప్రేమిస్తే. రామా రీల్స్ పతాకంపై జాన్ సుధీర్‌పూదోట నిర్మిస్తున్నారు. రవి భార్గవన్ దర్శకుడు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. నిర్మాత మాట్లాడుతూ ప్రేమలో మోసపోయే ఓ యువకుడి కథ ఇది. ప్రేమికుడి విరహవేదనను హ ృదయానికి హత్తుకునేలా తెరపై ఆవిష్కరించారు దర్శకుడు రవి భార్గవన్. ప్రేమిస్తే తర్వాత భరత్ నటిస్తున్న వినూత్న ప్రేమకథా చిత్రమిది.విజయ్ కురాకుల అయిదు అదుతేమైన బాణీలను అందించారు. నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెప్టెంబర్ నెలలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాం అని తెలిపారు. కాశీవిశ్వనాథ్, సురేఖావాణి, సన, కోటేశ్వరరావు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ముజీబ్ మాలిక్, ఎడిటింగ్: నందమూరి హరిబాబు, సహనిర్మాత: కిరణ్ తనమాల.

# మారుతి దర్శకత్వంలో...!

రారండోయ్ వేడుక చూద్దాం తరువాత నాగచైతన్య సినిమాల ఎంపిక విషయంలో స్పీడు పెంచారు. ప్రస్తుతం యుద్ధం శరణం, సవ్యసాచి చిత్రాల్లో నటిస్తున్న ఆయన తాజాగా మరో చిత్రానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. నాగచైతన్యతో ప్రేమమ్ వంటి హిట్ చిత్రాన్ని అందించిన సితారా ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ తాజా చిత్రాన్ని నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. యువ దర్శకుడు మారుతి దర్శకత్వం వహించనున్న ఈ చిత్రం త్వరలో సెట్స్‌పైకి రానుందని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాతో పాటు శర్వానంద్ హీరోగా ఓ చిత్రాన్ని నిర్మించడానికి నిర్మాత సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తారు. ఈ రెండు చిత్రాలకు సంబంధించిన పూర్తి వివరాల్ని త్వరలో తెలియజేస్తామని నిర్మాత సూర్యదేవర నాగవంశీ తెలిపారు.



# పొల్లాచ్చిలో పోరాటాలు

బెల్లంకొండ శ్రీనివాస్ కథానాయకుడిగా శ్రీవాస్ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్నది. పూజా హెగ్డే కథానాయిక. అభిషేక్ పిక్చర్స్ పతాకంపై అభిషేక్ నామా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందరరేగా నిర్మాత మాట్లాడుతూ ఇటీవల రామోజీ ఫిలింసిటీలో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో తొలి షెడ్యూల్ పూర్తి చేశాం. అలాగే హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొన్ని కీలక సన్నివేశాల్ని చిత్రీకరించాం. దీంతో రెండు షెడ్యూళ్లు పూర్తయ్యాయి. త్వరలో పొల్లాచ్చిలో 15 రోజుల పాటు భారీ షెడ్యూల్ జరపనున్నాం. అక్కడే పీటర్ హేయిన్స్ నేత ృత్వంలో ఓ భారీ పోరాట ఘట్టాన్ని ప్లాన్ చేశాం. ఈ ఫైట్ చిత్రానికి హైలైట్‌గా నిలుస్తుంది. ప్రేక్షకులను థ్రిల్ చేసే అంశాలతో ఆద్యంతం ఆసక్తికరంగా ఈ చిత్రాన్ని దర్శకుడు శ్రీవాస్ అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. శ్రీనివాస్‌కు మరో హిట్ చిత్రంగా నిలుస్తుందన్న నమ్మకంతో వున్నాం అన్నారు. జగపతిబాబు, శరత్‌కుమార్, మీనా, వెన్నెల కిషోర్, మధు గురుస్వామి, లావణ్య ప్రకాష్, పవిత్ర లోకేష్, బ్రహ్మాజీ తదితరులు నటిస్తున్నారు.



# ఐఓసీ ఉద్యోగులకు మూడో పీఆర్సీ వర్తింపజేయాలి

## సెప్టెంబరు 12న జంతర్‌మంతర్ వద్ద ధర్నా

హైదరాబాద్ : ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో పనిచేసే ఉద్యోగులకు జస్టిస్ సతీష్‌చంద్ర కమిషన్ సూచించిన మూడో పీఆర్సీ ప్రతిపాదనలు వర్తింపజేయాలని ఇండియన్ ఆయిల్ ఆఫీసర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.

సంస్థ ఉద్యోగులు ఏళ్ల తరబడి జీతభత్యాల విషయంలో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏఆర్‌వీ భద్రినాథ్ బుధవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో ఆందోళన వ్యక్తం చేశారు. గ్రాట్యుటీ, కరవు భత్యం, హెచ్‌ఆర్‌ఏ, కార్పస్ ఫండ్ తదితరాల్లో సంస్థ ఉద్యోగులు అసంతృప్తితో ఉన్నారని ప్రభుత్వం వెంటనే మూడో వేతన సవరణ ప్రతిపాదనల్ని ఈ కార్పొరేషన్ ఉద్యోగులకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తమ డిమాండ్ల సాధనకు దేశ వ్యాప్తంగా గల సంస్థ ఉద్యోగులు ఈనెల 31న కార్యాలయాల వద్ద గేట్ మీటింగ్‌లు, సెప్టెంబరు 5న నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, 12న దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జాతీయ స్థాయిలో ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధి జయప్రకాష్ బాబు ఉన్నారు.

# ఎకోతో హృద్రోగాల్ని గుర్తించడం తేలిక

## జాతీయ స్థాయి సదస్సులో డాక్టర్ దయాసాగర్‌రావు

హైదరాబాద్ : ఎకో పరీక్షల ద్వారా హృద్రోగ సమస్యలను గుర్తించడం తేలికని ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ దయాసాగర్‌రావు అన్నారు. అమీర్‌పేటలోని ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రిలో నిర్వహించిన ఎకోబీట్-2017 జాతీయ సదస్సుకు దయాసాగర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... ఎకో విధానంలో ప్రస్తుతం కార్డియాలజిస్టులే పరీక్షలు నిర్వహిస్తున్నారని, సేవలను మరింత విస్తృత పరచాలంటే వీటిని నిర్వహించడంలో ఫిజీషియన్లకూ శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ డి.శేషగిరిరావు మాట్లాడుతూ... హృద్రోగాల నివారణలో వస్తున్న విప్లవాత్మక మార్పులు, ఆధునిక చికిత్స పద్ధతులు, పరీక్షలపై వైద్య నిపుణులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఆధునిక వైద్య సేవలను అన్ని వర్గాలకూ చేరువ చేయగలగాలని సూచించారు. ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రి డైరెక్టర్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రఘు ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో వైద్యులు రాకేష్‌గుప్తా, పరాశర్, సమీర్ శ్రీవాత్సవ తదితరులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొన్నారు.

# పేదలకు కార్పొరేట్ వైద్యమందించడమే లక్ష్యం

## టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ ఛైర్మన్ పర్యాద కృష్ణమూర్తి

హైదరాబాద్ : పేద, బడుగువర్గాలకు కార్పొరేట్ వైద్యసేవలందించడమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం వైద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ రాష్ట్ర వైద్యసేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ) ఛైర్మన్ పర్యాద కృష్ణమూర్తి పేర్కొన్నారు. పరిశోధనా కేంద్రాల్లో (ల్యాబరేటరీ) అందుబాటులోకి తెస్తున్న అత్యాధునిక పరికరాలపై టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తోంది. కోఠిలోని తెలంగాణ వైద్యవిద్య సంచాలకుల కార్యాలయం (డీఎంఈ) ఆడిటోరియం వేదికగా శిక్షణా శిబిరాన్ని టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ ఛైర్మన్ పర్యాద కృష్ణమూర్తి, తెలంగాణ వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి రాజేశ్వర్ తివారీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రాంతాల ప్రజల సౌకర్యం కోసం త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా 40 డయాలిసిస్ కేంద్రాలు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. డీఎంఈ డా.రమేష్‌రెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక పరికరాలను సరైన పద్ధతిలో వినియోగించినప్పుడే మంచి సత్ఫలితాలిస్తాయన్నారు. టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ ఎండీ ఆర్.వేణుగోపాల్‌రావు, నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఆఫ్ టెస్టింగ అండ్ క్యాలీబ్రేటింగ్ ల్యాబరేటరీస్ (ఎన్‌ఏబీఎల్) ప్రతినిధులు డా.నీలీమా మూర్తి, డా.సోమయాజులు పాల్గొని మాట్లాడారు.

## శ్రీకాంత్ ఆత్మహత్యపై పారదర్శకంగా నివేదిక

హైదరాబాద్ : అసిఫాబాద్ విజిలెన్స్ క్వాలిటీ విభాగ ఏఈఈ శ్రీకాంత్ మృతిపై పారదర్శకంగా విచారణ చేపట్టి ఆ నివేదికను ప్రభుత్వానికి సమర్పించామని పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ విషయంలో సామాజికవర్గ ప్రాబల్యం లేదని అందరూ గుర్తించాలన్నారు. శ్రీకాంత్ ఆత్మహత్యకు కారకులైన వారికి చర్యలు తీసుకోవాలని ఎర్రమంజిల్ కాలనీలోని పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజినీర్ కార్యాలయం వద్ద తెలంగాణ పంచాయతీ రాజ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈఈని తప్పించి వేరొకరికి బాధ్యతలు అప్పగించామన్నారు.

# ధోనికి హామీ ఇవ్వండి




న్యూఢిల్లీ: వచ్చే వన్డే వరల్డ్ కప్ వరకూ భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని ఇటీవల వ్యాఖ్యానించిన మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్.. అందుకు సంబంధించి ధోనికి భరోసా కల్పించాలంటూ జట్టు మేనేజ్‌మెంట్‌కు హితవు పలికాడు. ఆ రకంగా ధోనికి హామీ ఇస్తేనే అతను మరింత స్వేచ్ఛగా ఆడటానికి వీలుంటుందని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో సెహ్వాగ్ మరోసారి ధోనికి మద్దతుగా నిలిచాడు.

ఒకవేళ ధోని విఫలమైతే అతని స్థానాన్ని భర్తీ చేసే విషయాన్ని ఆలోచిస్తామని చీఫ్ సెలక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్ చేసిన వ్యాఖ్యలను సెహ్వాగ్ తిప్పికొట్టాడు. ఎంఎస్‌కే ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు ఎంతమాత్రం సరికాదన్నాడు.

ధోని స్థానంపై భరోసా కల్పించాల్సింది టీమిండియా సెలక్టర్లేనని విషయం గుర్తుంచుకోవాలన్నాడు. భారత జట్టు టాపార్డర్ విఫలమైతే అప్పుడు ధోని ఉపయోగం కచ్చితంగా కనబడుతుంది. భారత టాపార్డర్ లో యువరాజ్, సురేశ్ రైనాల వంటి ఆటగాళ్లు విఫలమైన పక్షంలో ఆ తరువాత వచ్చే ధోని ఆదుకుంటాడు. దాన్ని చాలాసార్లు చూశాం కూడా. ప్రస్తుతం అద్భుతమైన ఫామ్ లో ఉన్న ధోని స్థానంపై జట్టు యాజమాన్యం భరోసా కల్పించాలి. 2019 వరకూ నీ స్థానం నీదే అనే హామీ ఇచ్చి ధోని మరింత స్వేచ్ఛగా ఆడటానికి దోహద పడండి'అని సెహ్వాగ్ పేర్కొన్నాడు. మరొకవైపు యువరాజ్, సురేశ్ రైనాల స్థానాన్ని కూడా సెలక్టర్లు పరిశీలించాలని సూచించాడు.

# డేరా చీఫ్‌గా గుర్మీత్ కుమారుడు?



చండీగఢ్: అత్యాచారం కేసులో డేరా సచ్చా సౌధా అధినేత గుర్మీత్ సింగ్‌కు 20 ఏళ్ల కారాగార శిక్ష పడిన నేపథ్యంలో తదుపరి చీఫ్ ఎవరన్న అంశం తెరపైకి వచ్చింది. గుర్మీత్ జైలుపాల వడంతో డేరా అధినేత్రిగా ఆయన దత్త కుమార్తె హనీప్రీత్ ఇన్సాన్‌కు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అయితే, గుర్మీత్ సొంత కుమారుడైన జస్మీత్‌కే బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ విషయంలో గుర్మీత్ తల్లి నసీబ్ కౌర్, భార్య హర్జీత్ కౌర్ జస్మీత్‌కు సాయం చేస్తున్నారట. త్వరలో హర్జీత్, నసీబ్‌లు గుర్మీత్‌ను కలిసి డేరా బాధ్యతలు జస్మీత్‌కు అప్పగించాల్సిందిగా కోరనున్నారట. మరోవైపు ప్రస్తుతం డేరాకు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్న విపాసన ఇన్సాన్ డేరా అధినేత్రిగా బాధ్యతలు తీసుకునే అవకాశం కూడా కనిపిస్తోంది.

ఈ విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని డేరా నిర్వాహకులు చెప్తున్నారు. వీటికంటే ముందు గుర్మీత్‌కు న్యాయస్థానం విధించిన 20 ఏళ్ల జైలు శిక్ష విషయమై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడమే తమ ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు.

## ఈ బ్యాంకులో రుణాలపై వడ్డీ తగ్గింపు

దిల్లీ: ప్రభుత్వ రంగ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) తమ ఖాతాదారులకు శుభవార్తను ప్రకటించింది. రుణాలపై వడ్డీరేట్లను 20 బేసిస్ పాయింట్లు తగ్గించింది. బ్యాంక్ రుణాలపై వడ్డీరేటును 9.35శాతం నుంచి 9.15శాతానికి తగ్గిస్తున్నాం అని బీఎస్‌ఈ ఫైలింగ్ సందర్భంగా పీఎన్‌బీ పేర్కొంది. తగ్గిన వడ్డీరేట్లు సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. అంతేగాక ఎంసీఎల్‌ఆర్ రేటును కూడా 20 నుంచి 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు బ్యాంకు తెలిపింది. ప్రస్తుతం ప్రభుత్వ రంగ అతిపెద్ద స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా.. అతి తక్కువ వడ్డీరేట్లతో రుణాలను ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ బ్యాంకులో రుణాలపై వడ్డీ 9 శాతంగా ఉంది. ఎస్‌బీఐ గత జులైలోనే ఈ వడ్డీరేట్లను తగ్గించింది.

# డబుల్ ఇళ్లకు కేటీఆర్ భూమిపూజ



హైదరాబాద్: దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా కేసీఆర్ పేద ప్రజలు ఆత్మగౌరవంగా బతికేందుకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తున్నారని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు.

ఈ రోజు నగరంలోని కుషాయిగూడలో డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు ఇచ్చిన ఇళ్లకు కేసీఆర్ ఇస్తున్న ఇళ్లకు మధ్య చాలా తేడాలు ఉన్నాయి.

ఇది ప్రతి ఒక్కరు గమనించాలి. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 18 వేల కోట్లతో 2.65 లక్షల ఇళ్లు కట్టిస్తామన్నారు. నిరుపేదలందరికి ఇళ్లు మంజూరయ్యేంత వరకు ఈ పథకం కొనసాగుతుంది. ఒక్క హైదరాబాద్ నగరంలోనే రూ. 8,500 కోట్లతో లక్ష డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తాం.

వచ్చే ఏడాది మొత్తం పేద వారంతా డబుల్‌బెడ్‌రూమ్ గృహ ప్రవేశాలతో బిజీగా ఉండాలని పేర్కొన్నారు.

## దావూద్ విషయమై ముషారఫ్

# ఘాటు వ్యాఖ్యలు



లాహోర్: అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం కోసం ఎన్నో ఏళ్లుగా భారత ప్రభుత్వం వెతుకుతోంది. అయితే దావూద్ పాకిస్థాన్‌లో ఉన్నాడని గతంలో వార్తలు వెలువడినా దీనిని ఆ దేశ ప్రభుత్వం ఖండిస్తూ వచ్చింది. తాజాగా పాక్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్ దావూద్ విషయమై ఓ పాకిస్థానీ ఛానెల్‌తో మాట్లాడారు. ఎంతోకాలంగా భారత్.. పాక్‌ను దూషిస్తోంది. అలాంటప్పుడు దావూద్ విషయంలో మేమెందుకు భారత్‌కి సాయం చేయాలి? దావూద్ పాకిస్థాన్‌లోనే ఎక్కడో ఒకచోట ఉండొచ్చు. భారత్ ముస్లింలను చంపేస్తోంది. ఇందుకు దావూద్ దీటుగా ప్రతిస్పందిస్తున్నాడు. అని ముషారఫ్ అన్నారు. 260 మంది ప్రాణాలను బలిగొన్న 1993 నాటి వరుస బాంబు పేలుళ్ల కేసులో దావూద్ ప్రధాన నిందితుడు. ఈ మారణకాండ తర్వాత అతను పాక్‌కు వెళ్లిపోయి... అక్కడి నుంచే నేర సామ్రాజ్యాన్ని నడుపుతున్నాడు. అయితే పాక్ ఈ విషయాన్ని ఎప్పుడూ ఖండించేది. ఇప్పుడు ముషారఫ్ దావూద్ పాక్‌లోనే ఉన్నాడని పరోక్షంగా చెప్పడంతో మరోసారి ఈ విషయం చర్చనీయాంశమైంది. దావూద్ పాక్‌లో 21 మారుపేర్లతో చెలామణి అవుతున్నట్లు బ్రిటన్ ప్రభుత్వం ఇటీవల గుర్తించింది. పాక్‌లో అతడికి మూడు చిరునామాలు కూడా ఉన్నాయని పేర్కొంది. బ్రిటన్ ఆర్థిక శాఖ తాజాగా విడుదల చేసిన ఆర్థిక ఆంక్షల జాబితాలో ఈ విషయాలు వెల్లడయ్యాయి.

# పీవీ సింధుకు సీఎం కేసీఆర్ సత్కారం



హైదరాబాద్ : ఇటీవల జరిగిన ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు, కోచ్ గోపిచంద్‌ను ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఘనంగా సత్కరించారు. ప్రగతిభవన్‌కు వచ్చి తాను సాధించిన రజత పతకాన్ని ఆమె సీఎం కేసీఆర్‌కు చూపించారు. ఈ సందర్భంగా క్రీడాకారిణి సింధు, కోచ్ గోపిచంద్‌లను సీఎం కేసీఆర్ శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ ఫైనల్‌లో కొద్దిలో ఓడిపోయినా మంచి ప్రతిభ కనబరిచావని పీవీ సింధును కొనియాడారు. బెటర్‌లక్ నెక్ట్స టైం. ఆల్ ద బెస్ట్ అని ఆమెను సీఎం కేసీఆర్ అభినందించారు. కార్యక్రమంలో మంత్రి కే తారకరామారావు, జీహెచ్‌ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### పీవీ సింధుకు ప్రత్యేక బహుమతులు మంత్రి కేటీఆర్ ట్వీట్

ప్రపంచ బ్యాడ్మింటన్‌లో రజత పతకం సాధించిన పీవీ సింధుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక బహుమతులు అందించారని మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో తెలిపారు. కరీంనగర్ నుంచి తెప్పించిన వెండి మెమెంటో, చేనేత శాలువా, పోచంపల్లి చీరెలను బహుమతులుగా పీవీ సింధు, కోచ్ గోపిచంద్‌కు అందజేసినట్టు పేర్కొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు



తిరుమల: తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వారిని తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్ దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో ఆలయం వద్దకువద్దకు చేరుకున్న గవర్నర్ దంపతులకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న గవర్నర్‌కు రంగనాయకుల మండపంలో అర్చకులు శేషవస్త్రంతో సత్కరించి వేదాశీర్వచనాలు ఇచ్చారు. తితిదే అధికారులు వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

శ్రీవారి దర్శనానికి ముందు గవర్నర్ దంపతులు వరాహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from ANH Apartments, Block-A, Flat No. 508, Bazar Ghat, Red Hills, Hyderabad-500 004. and printed at **VIJAYABHANU PRESS**, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003. R.N.I. No. 37754/81. Postal Regd. No. H-HD-1017/2006-08, Phone : 040 23370933, Fax : 040 66770933, Cell: 9701529570 ☆ e-mail: vijayabhanudaily@gmail.com